www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | శనివారం 12, జులై 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 269 | పేజీలు: 08 | వెల: 5/

## భద్రాద్రి ఇవోపై దాడి దుర్మార్గం

- ఘటనపై బిజెపి స్పందించకపోవడం దారుణం: కెటిఆర్



హైదరాబాద్,జులై11(వార్త వేదిక సూర్య): భద్రాద్రి ఇవోపై దాడిని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఖండించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పురుషోత్తపట్నంలో ఉన్న భద్రాద్రి దేవస్థాన భూముల్లో జరుగుతున్న ఆక్రమణలను, పక్కా భవన నిర్మాణాలను అడ్డుకునేందుకు వెళ్లిన ఆలయ కార్యనిర్వహణ అధికారిణి పైనా, 30 మంది సిబ్బందిపైనా ఆ గ్రామస్తులు మంగళవారం కర్రలతో దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. భద్రాద్రి ఆలయ ఈవోపై

మిగతా 2లో..

## కోయంబత్తూరు పేలుళ్ల కేసు

- ఎట్టకేలకు ప్రధాన నిందితుడి పట్టివేత



బెంగళూరు,జులై 11(వార్త వేదిక సూర్య): 1996 కోయంబత్తూరు బాంబు పేలుళ్ల కేసులో దాదాపు మూడు దశాబ్దాలుగా తప్పించుకుని తిరుగుతున్న ప్రధాన నిందితుడు, సీరియల్ కిల్లర్ సాదిక్ రాజా అలియాస్ టైలర్ రాజాను ఎట్టకేలకు అరెస్టు చేశారు. కర్ణాటకలోని విజయపురలో తప్పుడు గుర్తింపుతో నివసిస్తున్న అతన్ని కోయంబత్తూరు పోలీసులు పట్టుకున్నారు. చామరాజనగర్ జిల్లాలోని గుండ్లుపేటకు చెందిన సాదిక్ రాజా 1996 పేలుడు తర్వాత పరారీలో ఉన్నాడు. పోలీసు వర్గాల ప్రకారం.. నిందితుడు ఒకే చోట ఉండకుండా పలు రాష్ట్రాలకు మారుతూ తప్పించుకు తిరిగాడు. మొదట తమిళనాడు నుండి బెంగళూరుకు, తరువాత హుబ్బళ్లికి, చివరికి విజయపురలో స్థిరపడ్డాడు. గత 12 సంవత్సరాలుగా, అతను

మిగతా 2లో..

## భారత్‌పై పాక్ దాడికి ఒక్క ఆధారమైనా చూపగలరా



- ఆపరేషన్ సింధూర్‌పై విదేశీ మీడియా దుష్ప్రచారం
- లక్ష్యాలను ఛేదించడంలో భారత్ అసమాన ప్రతిభ
- ఐఐటీ మద్రాస్ 62వ స్నాతకోత్సవంలో అజిత్ ధోవల్

చెన్నై,జులై 11 (వార్త వేదిక సూర్య): ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ చేసిన దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందని విదేశీ మీడియా చేస్తున్న ప్రచారాలపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పాక్ దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందనే విషయాన్ని రుజువు చేయడానికి ఏ ఒక్క ఆధారాన్ని అయినా చూపాలని సవాలు విసిరారు. చెన్నైలోని ఐఐటీ మద్రాస్ 62వ స్నాతకోత్సవంలో

మిగతా 2లో..

## యూనివర్సిటీల్లో పెత్తనానికి భాజపా యత్నం

- రోహిత్ వేములను అడ్డుకున్న వారికి అందలం
- బెదిరింపులకు పాల్పడ్డ రామచంద్రరావుకు బిజెపి చీఫ్ పదవి
- దళితులు, ఆదివాసీలను అణగదొక్కేవారికి పదవులు
- ఢిల్లీలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

న్యూఢిల్లీ,జూలై11(వార్త వేదిక సూర్య): హెచ్‌సీయూ పీహెచ్‌డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన రామ చందర్ రావును తెలంగాణ బీజేపీ అధ్య క్షుడిగా ఎలా నియమిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుపై డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం నాడు ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులను భాజపా ప్రభుత్వం హరిస్తోందన్నారు. ఆయనకు ఆ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం పునరాలోచన చేయాలన్నారు. రోహిత్ వేముల మరణానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా పదవులు ఇస్తున్న బీజేపీ.. దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనపై



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరుపుతోందన్నారు. త్వరలోనే తెలంగాణలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకువస్తామని.. న్యాయశాఖ దీనిపై పనిచేస్తోందని చెప్పారు. రోహిత్ ఆత్మహత్యకు కారణమైన బండారు దత్తాత్రేయకు గవర్నర్

మిగతా 2లో..



## హిందీని వ్యతిరేకించడం సరికాదు

- హిందీ నేర్చుకోవడంతో లాభమే తప్ప నష్టం లేదు
- హిందీ దివస్ కార్యక్రమంలో డిప్యూటి సిఎం పవన్

హైదరాబాద్,జులై 11(వార్త వేదిక సూర్య): విద్య, ఉపాధి, వ్యాపార అవకాశాల కోసం భాషతో సంబంధం లేకుండా ముందుకెళ్తున్న ప్రస్తుత రోజుల్లో హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అలా చేయడం రాబోయే తరాల అభివృద్ధిని అడ్డుకోవడమే అవుతుందన్నారు. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఏర్పాటు చేసిన రాజ్య భాషా విభాగం గోల్డెన్ జూబ్లీ వేడుకలకు పవన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హిందీ భాషపై ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది.. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం.. బలవంతంగా.. రాష్ట్రాలపై హిందీని రుద్దే ప్రయత్నం చేస్తుందని ఆరోపణలు, విమర్శలు ఉన్నాయి.. అయితే, ఈ తరుణంలో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

హైదరాబాద్‌లో నిర్వహించిన హిందీ దివస్ కార్యక్రమంలో పాల్గొని హిందీ దివస్ శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. హిందీని ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అని వ్యాఖ్యానించారు.. మన దేశం వివిధ సంస్కృతులు ఉంటాయి.. అందరినీ హిందీ ఒక కామన్ భాషగా కలుపుతుందన్నారు.. విదేశస్తులు మన భాష నేర్చుకుంటారు.. మనం హిందీ అంటే ఎందుకు భయపడాలని

మిగతా 2లో..



## హెచ్‌సీఏ అవకతవకలపై లోతైన విచారణ

- నిందితుల కస్టడీకి సిఐడి పిటిషన్

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)లో చోటుచేసుకున్న ఆర్థిక అవకతవకలపై సీబీఐ దర్యాప్తు ముమ్మ రంగా కొనసాగుతోంది. ఈ కేసులో ఇప్పటికే అరెస్ట్ అయిన ఐదుగురు నింది తులు 14 రోజుల రిమాండ్‌లో ఉన్నారు. ఈ నేపథ్యంలో నిందితులను మరింతగా విచారించాల్సిన అవసరం ఉందంటూ, తెలంగాణ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్ మెంట్ (సీఐడీ)మల్కాజ్‌గిరి కోర్టులో కస్టడీ పిటిషన్‌ను దాఖలు చేసింది. సీఐడీ తమ పిటిషన్‌లో

మిగతా 2లో..



## టిటిడిలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

- కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్

తిరుమల,జూలై11(వార్త వేదిక సూర్య): టీటీడీలో 1000 మందికి పైగా అన్య మతస్థులు పని చేస్తున్నారని వారిని వెంటనే తొలగించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీనివాసుడిని

మిగతా 2లో..



## స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు

- హామీని అమలు చేస్తున్న ప్రభుత్వం మాది: పొన్నం

హైదరాబాద్,జులై 11(వార్త వేదిక సూర్య): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావాలని నిర్ణయించినట్లు బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఇచ్చిన హామీ మేరకు 42శాతం రిజర్వేషన్లు

మిగతా 2లో..



## కర్నాటక ప్రభుత్వం కీలక నిర్ణయం

- స్కూలు విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం
- వెల్లడించిన డిప్యూటి సిఎం శివకుమార్

బెంగళూరు,జులై 11(వార్త వేదిక సూర్య): కర్ణాటక ప్రభుత్వం విద్యార్థులకు గుడ్ న్యూస్ చెప్పింది.

మిగతా 2లో..

## సత్ఫలితాలు ఇచ్చిన బడిబాట

- ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ హర్షం

హైదరాబాద్,జులై 11(వార్త వేదిక సూర్య): రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన బడిబాట కార్యక్రమం సత్ఫలి తాన్ని ఇచ్చింది. ఎందరో పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. వివిధ తరగతుల్లో మొత్తం 3.68 లక్షల మంది విద్యార్థులు సర్కారు బడుల్లో చేరారు. ఈ విషయంపై సిఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 'మన తెలంగాణ'తో పాటు వివిధ పత్రికల్లో వచ్చిన కథనాలను జత చేసి ఆయన ఎక్స్ వేదికగా తన సంతోషాన్ని తెలియజేశారు. పదేళ్ల చీకట్లను



మిగతా 2లో..

## ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా ఆమోదం

- పార్టీకి రాజీనామాను ఆమోదిస్తూ నడ్డా ఆదేశాలు

హైదరాబాద్,జులై 11(వార్త వేదిక సూర్య): గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను భాజపా అధిష్ఠానం ఆమోదించింది. జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశాల మేరకు రాజాసింగ్ రాజీనామాను ఆమోదించామని, ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ ప్రకటన విడుదల చేశారు. భాజపా రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక విషయంలో అలిగిన రాజాసింగ్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ అందజేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ వేసేందుకు తనను అనుమతించ లేదని, అందుకే రాజీనామా చేసినట్టు పేర్కొన్నారు. తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బీజేపీకి రాజీనామాను తాజాగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆమోదించారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి సంబంధించిన విషయంలో నొచ్చుకున్న ఆయన పార్టీకి రాజీనామా చేశారు. ఆ సమయంలో రాజాసింగ్ తన రాజీనామా లేఖను రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి అందజేశారు. లేఖను స్పీకర్ కు పంపించాలని కూడా సూచించారు. తెలంగాణ

మిగతా 2లో..



## పదవి ఆశించి రాజీనామా చేయలేదు

- హిందుత్వ రక్షణకే బిజెపిలో చేరా
- చివరి శ్వాస వరకు హిందుత్వ కోసం పోరాడుతా
- ఎక్స్ వేదికగా రాజాసింగ్ స్పష్టీకరణ

హైదరాబాద్,జులై 11(వార్త వేదిక సూర్య): గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా ఆమోదంపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా రాజాసింగ్ స్పందించారు. హిందుత్వాన్ని రక్షించాలనే లక్ష్యంతో బీజేపీలో

మిగతా 2లో..



## మరోమారు కాళేశ్వరం కమిషన్ ముందుకు హరీష్ రావు

- కేబినేట్ నిర్ణయాలు..అసెంబ్లీ ఆమోదించిన వివరాలు అందచేత
- కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తప్పుల తడక
- విమర్శలు గుప్పించిన మాజీమంత్రి

హైదరాబాద్,జూలై11(వార్త వేదిక సూర్య): కాళేశ్వరం కమిషన్ చీఫ్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ ముందు విచారణకు మాజీ మంత్రి, సిద్దిపేట

మిగతా 2లో..

విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

యాదాద్రి భువనగిరి: యాదగిరిగుట్ట, యాదగిరిగుట్ట టౌన్, యాదగిరిగుట్ట రూరల్, బొమ్మలరామారం, గుండాల, అడ్డగూడూరు, ఆలేరు, భువనగిరి, భువనగిరి రూరల్, బీబీనగర్, తిరుమలగిరి, స్వర్ణగిరి దేవాలయం, రాజాపేట మండలాల విలేకర్లు కావలెను.

నల్లగొండ : చిట్యాల, నార్కట్‌పల్లి, కనగల్, తిప్పర్తి, మిర్యాలగూడ, మిర్యాలగూడ రూరల్, మాల్, మర్రిగూడెం, చింతపల్లి, గుర్రంపోడు, కోదాడ, సూర్యాపేట, నకిరేకల్, కట్టంగూర్, హుజూర్‌నగర్, మఠంపల్లి, త్రిపురారం, చందంపేట, దిండి మండలాలలో రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పోలోజు శ్రీనివాసాచారి

చైర్మన్ & ఎడిటర్.

9985389183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# యూనివర్సిటీల్లో పెత్తనానికి భాజపా యత్నం

(మొదటి పేజీ తరువాయి)

పదవి, ఏబీవీపీ నాయకుడు సుశీల్ కుమార్‌కు ఢిల్లీ యూనివర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్, రామచందర్ రావుకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఇచ్చారన్నారు. 2016లో యూనివర్శిటీ- యాజమాన్యం రోహిత్ వేములపై చర్యలు తీసుకునేలా యూనివర్శిటీ- వద్ద రామచందర్‌రావు ఆందోళన చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం దళితులు భయపడేలా బీజేపీ వ్యవహరిస్తోందని మండిపడ్డారు. దళితులు, ఆదివాసీలకు దేశంలో గౌరవం లేకుండా బీజేపీ ప్రవర్తిస్తోందని విమర్శించారు. దేశంలో దళితులు, ఆదివాసీలకు వ్యతిరేకంగా వ్యవహరించే వారికి బీజేపీ పదవులు ఇస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరమన్నారు ఉపముఖ్యమంత్రి. రాజ్యాంగానికి వ్యతిరేకంగా బీజేపీ వ్యవహరిస్తోందని ఫైర్ అయ్యారు. దేశంలో వందల ఏళ్లుగా వెనుకబడిన వర్గాలు అణచివేతకు గురవుతున్నాయని తెలిపారు. దేశంలో ఉన్న ప్రతీ పౌరుడి హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని డిప్యూటీ- సీఎం స్పష్టం చేశారు. అలాగే రోహిత్ వేముల చనిపోతే కనీసం ఆ కుటు-ంబాన్ని కేసీఆర్ పరామర్శించలేదని వ్యాఖ్యలు చేశారు. ఏ రోజు కూడా యూనివర్శిటీల సంక్షేమాన్ని పట్టించుకోలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తోందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. యూనివర్సిటీలపై పెత్తనాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఏబీవీపీ, ఏఎస్ఏ మధ్య ఘర్షణ జరిగినప్పుడు భాజపా నేత రామచందర్‌రావు హెచ్‌సీయూకి వెళ్లి అధికారులపై ఒత్తిడి తెచ్చారు. రోహిత్ వేములతో పాటు మరో నలుగురు విద్యార్థులను యూనివర్సిటీ నుంచి సస్పెండ్ చేయడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో అతను ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పట్లో ఈఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దళిత, ఆదివాసీలను భాజపా చిన్నచూపు చూస్తోంది. కేంద్ర ప్రభుత్వం చర్యలను మేధావులు వ్యతిరేకించాలని భట్టి విక్రమార్క అన్నారు. 2017లో హైదరాబాద్ యూనివర్సిటీలో జరిగిన రోహిత్ వేముల ఆత్మహత్య దేశాన్ని కుదిపేసిందని గుర్తు చేస్తూ.. ఆ ఘటన వెనుక ఉన్న అసలు బాధ్యులను దేశ ప్రజలముందు నిలబడే చర్యనే అతి పెద్ద ప్రశ్నగా ఆయన అభివర్ణించారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 2017 లో రోహిత్ వేముల ఆత్మహత్య దేశాన్ని షేక్ చేసింది. సూసైడ్ లేఖలో రోహిత్ వేముల రాసిన అంశాలను పరిశీలిస్తే, ఎన్నో విషయాలు తెలుస్తాయి. ఆత్మగౌరవం కోసం చేస్తున్న పోరాటాలను అడ్డుకున్న ఏబీవీపీ సుశీల్ కుమార్కు ఢిల్లీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టు ఇచ్చారు. ఇది దేశంలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలు గమనించాలని భట్టి ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ విద్యార్థులపై రామచందర్ రావు ఒత్తిడి తెచ్చారని వీసీపై ఒత్తిడి తెచ్చిన వ్యక్తిని బీజేపీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడమంటే, దళితులను ఇబ్బంది పెట్టిన వారికి బహుమతి ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు. అలాగే రోహిత్ వేముల కేసు పునర్విచారణకు కోర్టును ఆశ్రయించామని, త్వరలోనే తెలంగాణలో 'రోహిత్ వేముల చట్టం' తీసుకురావాలని సంకల్పించినట్లు అయన వ్యాఖ్యానించారు.

# భారత్‌పై పాక్ దాడికి ఒక్క ఆధారమైనా చూపగలరా

(మొదటి పేజీ తరువాయి)

డోభాల్ మాట్లాడుతూ, పాకిస్థాన్ లోపలకు వెళ్లి విజయవంతంగా 9 ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం దాడులు జరిపిందని, ఒక్క టార్గెట్ కూడా మిస్ కాలేదని చెప్పారు. ఉగ్రవాదులు ఎక్కడున్నారనే కచ్చితమైన సమాచారంతో ఈ దాడులు జరిపామని చెప్పారు. భారతదేశ ఇంటెలిజెన్స్, కార్యాచరణ కచ్చితత్వాన్ని ఈ మిషన్ చాటిచెప్పిందని అన్నారు. కేవలం 32 నిమిషాల్లో ఈ ఆపరేషన్ పూర్తి చేసినట్టు- చెప్పారు. భారతదేశ వ్యూహాత్మక ఆపరేషన్ విశ్వసనీయతను ప్రశ్నించే వారు భారత్ వైపు నష్టం జరిగిందని చెప్పే ఒక్క ఫోటోనైనా చూపించాలని సవాలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం పాక్‌లోని ఉగ్రస్థావరాలను ఎలా ధ్వంసం చేసిందనే విషయాలను వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో స్వదేశీ రక్షణ సాంకేతికతను వినియోగించి దాయాదికి ముచ్చెమటలు పట్టించామని అన్నారు. సోషల్ మీడియాలో విదేశీ వార్తాసంస్థలు ఆపరేషన్ సిందూర్‌పై ప్రచారం చేస్తున్న తప్పుడు కథనాలను డోభాల్ కొట్టిపడేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ అది చేసింది.. ఇది చేసిందంటూ విదేశీ మీడియా అసత్య కథనాలు ప్రసారం



చేసిందని మండిపడ్డారు. ఆ దేశంలో ఉగ్రస్థావరాలు ఎక్కడెక్కడ ఉన్నాయనే అత్యంత కచ్చితమైన సమాచారంతోనే భారత సైన్యం దాడులు నిర్వహించిందన్నారు. పాకిస్థాన్‌లోని 13 వైమానిక స్థావరాలు ధ్వంసమైన ఫొటోలు మాత్రమే బయటకు వచ్చాయి కానీ.. భారత్‌కు నష్టం జరిగినట్లు ఒక్క ఫొటో కూడా లేదని వ్యాఖ్యానించారు. భారత్‌కు చెందిన ఆయుధ స్థావరాలపై దేశ సైన్యం చిన్నగీత కూడా పడనివ్వలేదని అన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను, యుద్ధ పరిస్థితులను ఎదుర్కోవడానికి కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా రక్షణ రంగానికి అవసరమైన సాధన సంపత్తిని దేశీయంగానే రూపొందిస్తోందని డోభాల్ పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానాల ద్వారా ప్రయోగించిన బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్ భూభాగాల లోపలి వరకూ వెళ్లి ఆ దేశానికి చెందిన పలు వైమానిక స్థావరాలను దెబ్బతీశాయ న్నారు. పాకిస్థాన్ సైన్యం ఢిల్లీ లక్ష్యంగా ప్రయోగించిన ఫతాహ్-11 బాలిస్టిక్ క్షిపణులను భారత బలగాలు... గగనతల రక్షణ వ్యవస్థ ఎస్-400తో మధ్యలోనే సమర్థమంతంగా పేల్చివేశాయని తెలిపారు.

# మరోమారు కాళేశ్వరం కమిషన్ ముందుకు హరీష్ రావు

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు శుక్రవారం హాజరయ్యారు. బీఆర్‌కే భవన్‌లో మరోసారి పీసీ ఘోష్ కమిషన్‌ను హరీష్‌రావు కలిశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మరింత అదనపు సమాచారాన్ని ఇచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై ఆరుసార్లు కేబినెట్ ఆమోదం పొందిందని గుర్తుచేశారు మాజీ మంత్రి హరీష్‌రావు. అసెంబ్లీలో కూడా మూడుసార్లు ఆమోదించారని మాజీ మంత్రి హరీష్‌రావు తెలిపారు. ఈ వివరాలన్నీ డాక్యుమెంట్లతో సహా కమిషన్‌కు ఇచ్చానని చెప్పుకొచ్చారు. మిగిలిన వివరాలు రేవంత్ ప్రభుత్వం దగ్గరే ఉన్నాయని వివరించారు. కమిషన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి సమాచారం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినవన్నీ అసత్యాలేనని ఆరోపించారు. 50 ఏళ్లుగా కాంగ్రెస్‌వి అబద్ధాలు, మోసాలేనని విమర్శించారు. కృష్ణా జలాల్లో 299 టీ-ఎంసీల కేటాయింపు కాంగ్రెస్ పాపమేనని మండిపడ్డారు. సెక్షన్ 3 కింద నీళ్ల పంపిణీ చేయాలని అప్పుడే అడిగారని హరీశ్‌రావు గుర్తుచేశారు. ప్రజా భవన్‌లో కాళేశ్వరంపై ఇచ్చింది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదు...కవర్ పాయింట్ ప్రజెంటేషన్ అని మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానం, అహంకారం బయటపెట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లు చేసిన ద్రోహాన్ని కప్పిపుచ్చుకోవడానికి కవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని దెప్పిపొడిచారు. 299 టీ-ఎంసీల పేరుతో శాశత్వ ఒప్పందమని సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ఆనాడే 299 టీ-ఎంసీలకి ఉమ్మడి రాష్ట్రంలో ఒప్పందం చేశారని గుర్తుచేశారు. శాశ్వత ఒప్పందం కేసీఆర్ చేసి ఉంటే...సెక్షన్ 3 కోసం పోరాటం ఎందుకు చేస్తారని నిలదీశారు. సెక్షన్-3 విషయంలో ఉమా భారతి, గడ్కరీనీ కలిశారని చెప్పుకొచ్చారు మాజీ మంత్రి హరీష్‌రావు. కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేసి సెక్షన్-3ని కేసీఆర్ సాధించారని మాజీ మంత్రి హరీష్‌రావు ఉద్ఘాటించారు. బోర్డు తాత్కాలిక నీటి వినియోగం కోసం ఒప్పందం చేస్తుందని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి సైతం 299 టీఎంసీలకు సంతకాలు చేశారని మరి మీరు ఎలా చేశారని ప్రశ్నించారు. కృష్ణా నదిలో తెలంగాణ వాటాను రేవంత్ ప్రభుత్వం సాధించాలని కోరారు. రేవంత్ రెడ్డి అజ్ఞానంతో మాట్లాడారని.. తాను చాలా బాధతో చెబుతున్నానని అన్నారు.

కృష్ణానదిని దోచుకో అని రేవంత్ రెడ్డి చంద్రబాబుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానాన్ని తాను బయటపెట్టిన తర్వాత ఆయన మాట మార్చారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఎలాగూ తెలియదు... ఉత్తమ్ కుమార్ రెడ్డికి కూడా తెలీదు అంటే బాధేస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు చెప్పినట్లు- కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందా అని ప్రశ్నించారు. 573 టీ-ఎంసీలు చాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పడం అజ్ఞానమని విమర్శించారు మాజీ మంత్రి హరీష్‌రావు. 00 ఏళ్ల కింద కాకతీయులు, నిజాం కాలంలో కట్టిన ప్రాజెక్టలని రేవంత్‌రెడ్డి ఖాతాలో వేసుకున్నారు. దేశానికి స్వాతంత్రం రాకముందు కట్టిన ప్రాజెక్టలను కూడా ఆయన ఖాతాలో వేసుకున్నారు. కాంగ్రెస్ 6లక్షల ఎకరాలకు నీళు ఇస్తే...బీఆర్ఎస్ పాలనలో 48 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం. తుమ్మడిహెట్టి నుంచి బ్యారేజ్ మార్పుపై సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రప్రభుత్వాన్ని తప్పుబడుతున్నారు. కేంద్రం ఎందుకు అనుమతి ఇచ్చిందో ప్రశ్నించండి. 160 టీ-ఎంసీలకు కేంద్రం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అనుమతి తేలేదు?. అసెంబ్లీలో చర్చకు మేము సిద్ధం. మా మైక్ కట్ చేయకుండా, అసెంబ్లీ నుంచి పారిపోవద్దు. రేవంత్ 20 నెలల పాలనలో ఇప్పుడు ఒక్క చెరువు, చెక్ డ్యామ్ అయినా కట్టించారా.?. కేసీఆర్ ప్రభుత్వం ఏం చేయనిది నీళ్లు ఎలా వచ్చాయి.. పంటలు ఎలా పండాయి. కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లను వాడటం లేదు... 6శాతం నీళ్లను తక్కువగా వాడారని హరీష్‌రావు విమర్శించారు.

# హిందీని వ్యతిరేకించడం సరికాదు

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నించారు. హిందీ జబర్దస్త్ వస్తువు ఏమీ కాదు.. జర్మనీ, ఇతర భాషలు నేర్చుకుంటున్నాం.. కానీ, హిందీతో రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.. హిందీ మనది అనడంలో సిగ్గు ఎందుకు..? హిందీ నీ ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అన్నారు పవన్ కల్యాణ్.. బెంగాలీ గీతం జాతీయ గీతం అయింది.. అబ్దుల్ కలాం మిస్సైల్ మన్ అయ్యారు.. దక్షిణ భారత దేశస్తుడు చేసిన జెండా భారత జెండా అయింది.. ప్రతీ భాష జీవ భాష.. రాష్ట్ర భాష హిందీ.. రాష్ట్ర భాష హిందీని స్వాగతిస్తున్నారు.. మాతృ భాష మన అమ్మ భాష అయితే.. పెద్దమ్మ భాష హిందీగా అభివర్ణించారు.. హిందీని వ్యతిరేకించడం రాబోయే తరాల అభివృద్ధిని పరిమితం చేయడమే అవుతుందన్నారు పవన్ కల్యాణ్.. ఉర్దూను, పర్షియన్ ను అంగీకరించి.. హిందీని



వ్యతిరేకించడం అవివేకం అవుతుందన్నారు.. 31 శాతం సినిమాలు హిందీ లో డబ్ అవుతున్నాయి.. వ్యాపారానికి హిందీ కావాలి.. కానీ, నేర్చుకోవడానికి అభ్యంతరం ఎందుకు? అని నిలదీశారు పవన్ కల్యాణ్.. హిందీలో డబ్ అయిన 31 శాతం సౌత్ ఇండియన్ సినిమాలు ఆదాయం తెచ్చిపెడుతున్నాయి. వ్యాపారానికి హిందీ కావాలి కానీ, నేర్చుకోవడానికి ఎందుకు ఇబ్బంది. హిందీ నేర్చుకోవడమంటే మన ఉనికిని కోల్పోవడం కాదు. ఇంకో భాషను అంగీకరించడమంటే ఓడిపోవడం కాదు.. కలిసి ప్రయాణించడం' అని పవన్ కల్యాణ్ అన్నారు. వేడుకల్లో భాగంగా దక్షిణ సంవాదం పేరిట నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పదవి ఆశించి రాజీనామా చేయలేదు

(మొదటి పేజీ తరువాయి)

చేరానని.. ఏ పదవి, అధికారం ఆశించి రాజీనామా నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. చివరి శ్వాస వరకు హిందూ సమాజ హక్కుల కోసం తన గళం వినిపిస్తూనే ఉంటానని రాజాసింగ్ ట్వీట్ చేశారు.
సరిగ్గా 11 సంవత్సరాల క్రితం నేను భారతీయ జనతా పార్టీలో చేరాను. ప్రజలకు సేవ చేయడం, దేశానికి సేవ చేయడం, హిందుత్వాన్ని రక్షించడం అనే లక్ష్యంతో నేను బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నాను. బీజేపీ నన్ను నమ్మి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా మూడుసార్లు గోషామహల్ నుంచి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చింది. ఇందుకు బీజేపీ నాయకత్వానికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈరోజు భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నా రాజీనామాను ఆమోదించారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు-చేయాలనే కలతో పగలు, రాత్రి పని చేస్తున్న లక్షలాది మంది బీజేపీ కార్యకర్తల బాధను నేను ఢిల్లీకి తెలియజేయలేకపోవచ్చు. నేను ఈ నిర్ణయం ఏ పదవి, అధికారం లేదా వ్యక్తిగత ఆసక్తి కారణంగా తీసుకోలేదని స్పష్టం చేయాలనుకుంటు-న్నాను. నేను హిందుత్వానికి సేవ చేయడానికి పుట్టాను. నా చివరి శ్వాస వరకు హిందుత్వం కోసం పని చేస్తూనే ఉంటాను. హిందుత్వం, జాతీయత, సనాతన ధర్మాన్ని రక్షించడానికి నేను ఎల్లప్పుడూ పూర్తి భక్తి, నిజాయితీతో పని చేస్తాను. నా చివరి శ్వాస వరకు సమాజ సేవ, హిందూ సమాజ హక్కుల కోసం నా గొంతుకను వినిపిస్తూనే ఉంటాను. జై శ్రీ రామ్' అంటూ రాజాసింగ్ సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్టు చేశారు.

## హెచ్‌సీఏ అవకతవకలపై
# లోతైన విచారణ

నిందితులను 10 రోజుల పాటు తమ కస్టడీకి అప్పగించాలని కోరింది. ఈ కస్టడీ పిటిషన్‌పై నేడు మల్కాజ్‌గిరి కోర్టు విచారణ జరిపనుంది. విచారణ అనంతరం కోర్టు తుది తీర్పు వెల్లడించనుంది. హెచ్‌సీఏ వ్యవహారాలపై విచారణ చేస్తున్న సీఐడీ, అసోసియేషన్ పేరుతో భారీగా అక్రమాలు చోటు-చేసుకున్నట్టు-గుర్తించింది. హెచ్‌సీఏకి వచ్చిన నిధుల దుర్వినియోగం, క్లబ్బులకు జరిగిన నిధుల కేటాయింపు, ఖర్చుల తీరును తేల్చే క్రమంలో అనేక అనుమానాస్పద అంశాలు వెలుగులోకి వచ్చాయి. ప్రధానంగా హెచ్‌సీఏ మాజీ అధ్యక్షుడు జగన్మోహన్ రావు ఈ అవకతవకలకు కీలక సూత్రధారిగా వ్యవహరించినట్టు అధికారులు భావిస్తు న్నారు. బీసీసీఐ, ఐపీఎల్ ఫ్రాంచైజీల నుంచి గత రెండు సంవత్సరాలలో హెచ్‌సీఏకి దాదాపు రూ. 300 కోట్లు-వచ్చినట్టు సమాచారం. ఈ మొత్తంలో ఎన్నికలు, క్లబ్‌లకు నిధుల మంజూరు, ప్రాజెక్టుల కేటాయింపులపై అనేక ప్రశ్నలు నిలుస్తున్నాయి. ఈ అంశాలపై స్పష్టత కోసం సీఐడీ నిందితులను కస్టడీలోకి తీసుకుని విచారించాలని కోరుతోంది. ఈ కేసు నేపథ్యంలో హెచ్‌సీఏలో ఉన్న లోపాలను సమూలంగా పరిష్కరిం చాలని, ఆటతో నడిచే వ్యవస్థలు పారదర్శకంగా ఉండాలని క్రికెట్ అభిమానులు ఆశిస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఐ ఈఆలో అవకతవకలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ఐఈఆ కేసు వివరాలు ఇవ్వాలని సీఐడీకి ఈడీ లేఖ




రాసింది. రిమాండ్ రిపోర్టులు, వాంగ్మూలాలు ఇవ్వాలని లేఖలో సీఐడీని ఈడీ కోరింది. సీఐడీ నుంచి వివరాలు రాగానే కేసు ఈడీ నమోదు చేయనుంది.

# భద్రాద్రి ఇవోపై దాడి దుర్మార్గం

(మొదటి పేజీ తరువాయి)

దాడి జరిగిన ఘటనపై బీజేపీ రాచమంద్రా నోరు తెరవరేం..? అని కేటీఆర్ ప్రశ్నించారు. రాములోరి భూములను ఆక్రమించుకుంటోంటే మాటైనా మాట్లాడరేం? మీ భాగస్వామి ప్రభుత్వం చెరలో ఉన్నాయని వదిలేస్తున్నారా? లేక ఈసారి మొత్తం భద్రాద్రినే గంపగుత్తగా వారి చేతిలో పెడదామనుకుంటున్నారా? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఓట్ల కోసమే చేసే మీ రామజపాలను, సీట్ల కోసమే వేసే మీ దొంగ నాటకాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. మోదీతో మాట్లాడతారో, మీ దోస్తు దగ్గర మోకరిల్లుతారో మీ ఇష్టం.. భద్రాద్రిని కాపాడండి.. ఆక్రమణల చెర నుంచి విడిపించండి అని కేటీఆర్ పేర్కొన్నారు.

# కోయంబత్తూరు పేలుళ్ల కేసు

(మొదటి పేజీ తరువాయి)

కూరగాయల వ్యాపారిగా పనిచేస్తూ, మారు పేరుతో నివసిస్తూ, తక్కువ ప్రొఫైల్ జీవితాన్ని గడిపాడు. అతను హుబ్బళ్లిలో ఒక స్థానిక మహిళను కూడా వివాహం చేసుకున్నాడు. ఇది అతను సమాజంలో కలిసిపోవడానికి మరింత సహాయపడింది. సాదిక్ రాజా 1996 కోయంబత్తూరు పేలుడులో పాల్గొనడమే కాకుండా.. మధురై, నాగూర్ పేలుళ్లతో సహా ఇతర ప్రధాన సంఘటనలలో కూడా పాత్ర పోషించాడని దర్యాప్తులో వెల్లడైంది. అతనిని గుర్తించకుండా ఉండటానికి.. తన పేరు, గెటప్, నివాసాన్ని మారుస్తూ తిరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. చివరికి.. కోయంబత్తూరు పోలీసులు పక్కా విశ్వసనీయ నిఘా సమాచారం ఆధారంగా రంగంలోకి దిగి అరెస్టు చేశారు. చివరి దశ వరకు విజయపురలోని స్థానిక పోలీసులకు కూడా వివరాలను దాచిపెట్టి, ఈ ఆపరేషన్ అత్యంత రహస్యంగా నిర్వహించారు. తమిళనాడు ఉగ్రవాద నిరోధక దళం, కోయంబత్తూరు నగర పోలీసుల సంయుక్త బృందం ఈ ఆపరేషన్‌కు నాయకత్వం వహించింది. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న ఒక సీనియర్ పోలీసు అధికారి మాట్లాడుతూ.. 'అరెస్టు నుంచి తప్పించుకునేందుకు సాదిక్ తన పేరు, నివాసాన్ని మార్చుకుంటూనే ఉన్నాడు. సంవత్సరాల తరబడి ట్రాక్ చేసిన తర్వాత, మేము చివరికి అతను ఉండే ప్రాంతాన్ని గుర్తించాం. విచారణ, ఇతర నిందితుల నుండి వచ్చిన ఇన్‌పుట్‌ల ద్వారా అతన్ని పట్టుకున్నాం' అని చెప్పారు. సాదిక్ రాజాను అదుపులోకి తీసుకుని తదుపరి విచారణ కోసం తమిళనాడుకు తరలించారు. 29 ఏళ్లుగా తప్పించుకుని తిరుగుతున్న నిందితుడిని పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన 2023లో స్థాపించబడిన ఉగ్రవాద నిరోధక దళాన్ని ముఖ్యమంత్రి ఎం కె స్టాలిన్ అభినందించారు.

# టిటిడిలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రమంత్రి బండి సంజయ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రికి ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం కేంద్రమంత్రి బండి సంజయ్ ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. టీటీడీలో పని చేస్తున్న



అన్యమత ఉద్యోగులను తొలగించాలని అన్నారు. వారికి హిందూ సనాతన ధర్మంపై విశ్వాసం లేదన్నారు. టీటీడీ పాలకమండలి వెంటనే స్పందించి వారందరినీ తొలగించాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఓ ఉద్యోగిని తొలగించడంపై స్పందించిన కేంద్రమంత్రి.. ఒకరిని తొలగిస్తే సరిపోదని, ఇక్కడ పనిచేస్తున్న అన్యమత ఉద్యోగస్థులందరినీ గుర్తించి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అన్యమస్థులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు
తీసుకోవాలన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ధూప దీప నైవేద్యాలకు నోచుకోని ఆలయాలతోపాటు-పురాతన ఆలయాలను టీటీడీ అభివృద్ధి చేయాలని సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఇల్లెందు రామాలయం, కొండగట్టు ఆంజనేయ స్వామి, వేములవాడ ఆలయాల అభివృద్ధికి టీటీడీ సహకారం అందించాలని కేంద్రమంత్రి కోరారు. శ్రీవారి సేవలో నిజమైన భక్తి, నిబద్ధతతో పనిచేసే వారికే అవకాశం కల్పించాలంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు.

# స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

అమలు చేస్తున్నామని అన్నారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీల నోటి వద్ద ముద్ద లాక్కోవద్దని విపక్షాలకు విజ్ఞప్తి చేశారు. భాజపా బలహీన వర్గాలకు వ్యతిరేకమన్నారు. రాష్ట్రంలో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒకదాని తర్వాత ఒకటి చేసుకుంటూ వెళ్తున్నాం. కులగణన నుంచి రిజర్వేషన్ల పెంపు వంటివి చట్టం చేసి కేంద్రానికి పంపే వరకు సీఎం రేవంత్‌రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రివర్గ సహచరులు అందరం కృషి చేశాం. కామారెడ్డి డిక్లరేషన్ నుంచి 42శాతం రిజర్వేషన్ల వరకు ఎక్కడా కాంగ్రెస్ పార్టీ తగ్గలేదు. కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుంది. ఇప్పటికే పంచాయతీ ఎన్నికలు ఆస్యమయ్యాయి. ఎవరూ అడ్డుపడొద్దు'అని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు.

# సత్ఫలితాలు ఇచ్చిన బడిబాట

(మొదటి పేజీ తరువాయి)

పారదోలి... ప్రభుత్వ పాఠశాలల్లో అక్షర జ్యోతులు వెలుగుతున్నాయి. పేద బిడ్డల చదువుల గుడులు అక్షర మంత్రోశ్చారణలతో పవిత్రతను సంతరించుకున్నాయి. సర్కారు బడికి గత పాలకులు వేసిన తాళాలు బద్ధలవుతున్నాయ. పాఠశాలల్లో కనిపిస్తోన్న ఈ గుణాత్మక మార్పు తెలంగాణ భవిష్యత్ గమనానికి సంకేతం. ప్రజా ప్రభుత్వ సంకల్పానికి ఇది నిదర్శనం. ఈ అక్షర యజ్ఞంలో చేతులు కలిపిన ప్రతి ఒక్కరికి నా అభినందనలు' అంటూ సిఎం రేవంత్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# కర్నాటక ప్రభుత్వం కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

కర్ణాటక పబ్లిక్ స్కూల్స్ సహా ప్రభుత్వ పాఠశాలల్లో లోయర్ కిండర్ గార్టెన్ నుండి ప్రీయూనివర్శిటీ కోర్సు వరకు చదువుతున్న విద్యార్థులకు ఉచిత బస్సు సర్వీసును ప్రకటించింది. శుక్రవారం ఉప ముఖ్యమంత్రి శివకుమార్ ఉచిత బస్సుపై ప్రకటన చేశారు. మారుమూల, వెనుకబడిన ప్రాంతాల పిల్లలకు ప్రయాణ ఖర్చులను తగ్గించడం, పాఠశాల హాజరును పెంచడం లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సేవ విద్యార్థులు విద్యను పొందడాన్ని సులభతరం చేయడమే కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు, సమయపాలన, మొత్తం విద్యా పనితీరును మెరుగుపరుస్తుందని ప్రభుత్వం విశ్వసిస్తుందని చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదిగా.. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది! ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కర్ణాటక ప్రభుత్వ పాఠశాలల్లో రఔఏ నుండి ÷ఖఈ వరకు చదువుతున్న విద్యార్థులకు ఉచిత బస్సు సర్వీసును ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని డిప్యూటీ సిఎం శివకుమార్ చెప్పారు.

# ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీలో చాలా లోపాలు ఉన్నాయని.. కొంతమంది పార్టీలో ఎదగకుండా చేస్తున్నారని ఆయన ఆ సమయంలో వ్యాఖ్యానించారు. అలాగే కొందరు పార్టీ ప్రగతికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తనకు మద్దతు ప్రకటించిన ముగ్గురు కౌన్సిల్ మెంబర్స్‌ను బెదిరించారని ఆయన అప్పట్లో ఆరోపించారు. తనను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేట్ చేయనివ్వలేదని.. ప్రెసిడెంట్ ను ఎవరిని చేయాలో ముందే నిర్ణయించుకున్నప్పుడు ఎన్నికలు ఎందుకు..? అని తీవ్ర స్థాయిలో ప్రశ్నించారు.






## రోడ్ల మరమ్మత్తుల పనులను పరిశీలించిన కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

**సికింద్రాబాద్, జూలై 11(వార్త వేదిక సూర్య):** బోనాల పండుగ సందర్భంగా పాలారం బండ్లకు ఇబ్బందులు లేకుండా మైలర్ గడ్డ బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రక్కన గల్లీలో జరుగుతున్న రోడ్ల మరమ్మత్తుల పనులను కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఐఆర్టి వాహనాలు ఉండేవి అని ఆ వాహనాలు ఉన్నప్పుడు గల్లీలలో మట్టి తీసుకోవడానికి ఇతరత్ర చెత్తను తరలించడానికి ఉపయోగపడిందని అన్నారు కానీ ఇప్పుడు హైడ్రా వాహనాలు అని కొత్తగా ఏర్పాటు చేసిన వాహనాలు వారానికి 3రోజుల చొప్పున డివిజన్ లో పని చేస్తుంది గతంలో ఉన్న ఐఆర్టి వాహనాలు పునరుద్ధరించాలని జిహెచఎంసి వారిని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏ ఈ కౌశిక్,నాయకులు కరాటే రాజు, రాజా సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి కాలువల పనులను పరిశీలించిన కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్

**సికింద్రాబాద్, జూలై 11(వార్త వేదిక సూర్య):** బౌద్ధనగర్ డివిజన్ రోడ్ నెంబర్ 08 లో జరుగుతున్న నీటి కాలువల పనులను శుక్రవారం స్థానిక కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ ఎఈ లావణ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... స్థానికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు అదేవిధంగా పనుల్లో నాణ్యతమైన విషయంలో రాజీపడకూడదాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నేతలు ఉన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 11(వార్త వేదిక సూర్య):** బీసీలకు 42% రిజర్వేషన్లు కేటాయించిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ... బీసీలకు ఈ మేరకు



ఇచ్చిన రిజర్వేషన్లు చారిత్రాత్మకమైనవి. ఇది బీసీ వర్గాల సంక్షేమానికి, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు గట్టి అడుగు అని పేర్కొన్నారు.అలాగేప్రభుత్వం తీసు కున్న ఈ నిర్ణయం ప్రజల ఆకాంక్షలకు న్యాయం చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ వర్గాలు ఎప్పటికీ ఋణపడి ఉంటాయి అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ సంఘాల ప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నార్సింగి పురపాలక సంఘం సిబ్బందికి వంద రోజుల ప్రణాళికలో భాగంగా హెల్త్ క్యాంప్

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 11(వార్త వేదిక సూర్య):** కమిషనర్ ఆదేశాల మేరకు, వంద రోజుల ప్రణాళికలో భాగంగా నార్సింగి పురపాలక సంఘం శుక్రవారం తమ సిబ్బంది కోసం ఒక ఆరోగ్య శిబిరాన్ని (హెల్త్ క్యాంప్) నిర్వహించారు. సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఈ హెల్త్ క్యాంప్‌ను ఏర్పాటు చేసినట్లు




అధికారులు తెలిపారు.

ఈ శిబిరం ద్వారా సిబ్బంది తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవడానికి మరియు అవసరమైన సలహాలు పొందడానికి అవకాశం లభించింది. ఈ వంద రోజుల ప్రణాళికలో భాగంగా మరిన్ని ప్రజోపయోగ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పురపాలక సంఘం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి. నరేష్ కుమార్, వార్డు ఆఫీసర్లు, జవాన్లు, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ముష్కి చెరువు అభివృద్ధి పేరుతో జరుగుతున్న పనులపై సమీక్ష

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 11(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని ముష్కి చెరువు పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి పేరుతో ఇటీవల చేపట్టిన కొన్ని పనులు, స్థానిక ప్రజలకు మరియు చెరువు పర్యావరణానికి నష్టం కలిగించేలా ఉన్నాయని నివేదికలు వెలుగులోకి వచ్చాయి. ఈ విషయాన్ని గమనించిన స్థానిక కమ్యూనిటీ సభ్యులు గత రెండు సంవత్సరాలుగా – ముఖ్యంగా ఇటీవల మూడు వారాలుగా – మణికొండ, నార్సింగ్ మున్సిపల్ కమిషనర్లు మరియు స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను పలుమార్లు కలసి సమస్యలపై వివరించారు. గత సోమవారం హెచ్ఎండిఏ అడిషనల్ కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన సమీక్ష సమావేశంలో ప్రజలు వివరించిన అంశాలపై అధికారులు సానుకూలంగా స్పందించారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రతి పని సరైన విధానంలో జరగాలని సూచించారు. గతంలో జరిగిన లోపాలను సరిచేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. (ఫుల్ ట్యాంక్ లెవల్) ప్రాంతంలో అక్రమంగా వేసిన మట్టిని తొలగించడం. వర్షపు నీటి మరియు మురుగు నీటి ప్రవాహాన్ని అడ్డుతున్న మట్టిని తొలగించి పాత కాలువ పునరుద్ధరణ చెరువు గేటు వద్ద పోసిన మట్టిని తొలగించడం.

చెరువును రక్షించేందుకు కార్యాచరణను ప్రారంభించనున్నారు.



చెరువును పరిరక్షించే దిశగా కమ్యూనిటీ భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు పునఃసంఘటన అవుతున్నాయి. ప్రజలు తమ సహకారంతో ముందుకు వస్తే ముష్కి చెరువు మరోసారి సజీవంగా మారుతుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ శాఖ ఏ ఈ మణికొండ మున్సిపాలిటీ అధికారులు, తత్వ రియల్ ఎస్టేట్ సంస్థ ప్రతినిధులు, మైహోమ్ అవతార్ మరియు హాల్‌మార్క్ విసినియా రెసిడెంట్స్, గుడిమల్కాపూర్ మార్కెట్‌యార్డ్ చైర్మన్ మల్లేష్, మున్సిపల్ నాయకులు రామకృష్ణారెడ్డి, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతినగర్, మధుబన్ కాలనీల్లో అభివృద్ధి పనులు

### - ప్రజల సమస్యలపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన తోకల శ్రీనివాస్ రెడ్డి

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 11(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో శాంతినగర్ అయ్యప్ప స్వామి దేవాలయ పరిసర ప్రాంతాల్లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్ పనులను, అలాగే మధుబన్ కాలనీ మధురనగర్‌లో జరుగుతున్న భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ పనులను నియోజకవర్గ ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ శ్రీ తోకల శ్రీనివాస్ రెడ్డి హెచ్ఎండబ్ల్యు ఎస్ ఎస్ ఎస్ బి మరియు జి హెచ్ ఏంసి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికుల విజ్ఞప్తిపై బొంబే కాలనీలో జరిగిన పర్యటనలో, డ్రైనేజ్ పైప్‌లైన్ దెబ్బతినడంతో రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తున్న పరిస్థితిని గుర్తించి అధికారులపై



తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్య చిన్నదిగా ఉన్నప్పుడే చిత్తశుద్ధితో పనిచేస్తే ఈ స్థితి వచ్చేది కాదని, ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మీకు కనబడదా? అంటూ నిలదీశారు. వర్షాకాలం నేపథ్యంలో అధికారులను అప్రమత్తం చేస్తూ, పనులపై నిర్లక్ష్యం వద్దని హెచ్చరించారు. బోనాల పండుగను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు సమస్యలు తలెత్తితే సహించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం సి ఏ ఈ నరసింహ మూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, హెచ్ ఎం డబ్ల్యు ఎస్ మేనేజర్ ప్రసాద్, రాంకీ రాకేష్, జవాన్ శేఖర్, డివిజన్ అధ్యక్షుడు గోదా పాండు యాదవ్, మాజీ అధ్యక్షుడు అడిగే జనార్ధన్, బుచ్చిరెడ్డి, నర్సిరెడ్డి, శ్రీనివాస్, సంపత్, బబ్లూ, ఎల్ వి రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రమేష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాజావర్ధన్ రెడ్డి, శంకర్ రెడ్డి, భూపతిరెడ్డి, అంజి, ఉత్తం, కిషోర్, కొండల్, రమేష్ రెడ్డి, బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలకు విలువ లేకుండా మారిందా? - యాదగిరి భాస్కర్ ప్రశ్న

### ఎల్లమ్మ దేవాలయం ఎదుట ప్రమాదాల పరంపర - ప్రభుత్వం ఎప్పటికి స్పందిస్తుందో?

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 11(వార్త వేదిక సూర్య):** హైదరాబాద్ నగరానికి చెందిన ఇన్నర్ రింగ్ రోడ్డులోని దుర్గానగర్ నుండి ఆరాంఘర్ వరకు నిర్మించిన డివైడర్లతో వాహనాల రద్దీకి నియంత్రణ వచ్చినా, పాదచారుల భద్రతపై పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరు తీవ్ర విమర్శలకు గురవుతోంది.

ప్రత్యేకించి మార్కండేయ నగర్ శ్రీ ఎల్లమ్మ దేవాలయం ఎదురుగా జీబ్రా క్రాసింగ్ లేకపోవడంతో వాహనాల వేగం మార్గాన్ని దాటి వెళ్లే కార్మికులకు ప్రాణభయంగా మారుతోంది. రోజూ 2000 మంది వరకు కార్మికులు ఈ దారినే ఉపయోగిస్తున్నారు. వేగంగా వచ్చే వాహనాలను నియంత్రించే విధంగా స్పీడ్ బ్రేకర్లు, వేగ పరిమితి లైన్లు, హెచ్చరిక బోర్డులు కూడా లేవు. ఇటీవల జరిగిన ఒక ఘోర రోడ్డు ప్రమాదంలో పూనమ్ అనే మహిళా కార్మికురాలు తీవ్రంగా గాయపడింది. కాటేదాన్ పారిశ్రామిక వాడలో పని ముగించుకుని ఇంటికి వెళ్తుండగా, ఎల్లమ్మ దేవాలయం ఎదురుగా రోడ్డును దాటుతుండగా వేగంగా వచ్చిన వాహనం ఆమెను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె చేతి మరియు కాలి భాగాల్లో తీవ్రమైన గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి 108 కు సమాచారం ఇచ్చి ఆమెను ఆసుపత్రికి తరలించారు.

ఈ నేపథ్యంలో భారతీయ రాష్ట్ర సమితి డివిజన్ సీనియర్







నాయకులు యాదగిరి భాస్కర్ స్పందిస్తూ ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే అనేక మంది గాయపడ్డారు, మరికొంతమంది ప్రాణాలు కోల్పోయారు. అయినా జీబ్రా క్రాసింగ్, స్పీడ్ లిమిట్ లైన్లు వంటి ప్రాథమిక భద్రతా ఏర్పాట్లు లేకపోవడం బాధాకరం అని అన్నారు. పూనమ్ ప్రమాదం ఉదాహరణ మాత్రమే. ఈ ప్రాంతంలో రోజూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధంగా ఉన్నారు" అని ఆయన హెచ్చరించారు. ప్రజల డిమాండ్లు ఎల్లమ్మ దేవాలయం వద్ద తక్షణంగా జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేయాలి. కనీసం స్పీడ్ లిమిట్ సూచికలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి. ఉదయం 7-10 గంటలు, సాయంత్రం 4-8 గంటల మధ్య ట్రాఫిక్ సిబ్బందిని నియమించాలి పాదచారుల కోసం ప్రత్యేక నడక దారులు సిద్ధం చేయాలి. ప్రజల ప్రాణాలను రక్షించేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించాలని స్థానికులు, కార్మికులు, రాజకీయ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.





# శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో హుండీలు లెక్కింపు

### - కార్యనిర్వహణాధికారి యన్. లావణ్య

**ఎల్ బి నగర్, జూలై 11(వార్త వేదిక సూర్య):** శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థాన గత 112 రోజులు భక్తులు కానుకలు వేసిన హుండీలు తేది 11-07-2025, శుక్రవారము రోజున శ్రీమతి లావణ్య, ఆలయ కార్యనిర్వహణాధికారి, దేవాదాయ శాఖ పర్యవేక్షణ అధికారిగా హాజరైన వి. ప్రేం కుమార్ రావు, కార్యనిర్వహణాధికారి పర్యవేక్షణలో, ఆలయ చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి, ధర్మకర్తలు దిండు ప్రవీణ్ గౌడ్, తోకటి కిరణ్ కుమార్, సింగంశెట్టి శ్రీనివాస్, జనుంపల్లి విష్ణువరన్ రెడ్డి, నారాయణ్ దుర్గారెడ్డి, శ్రీమతి కె. కవిత, ఓరుగంటి నరేష్, కొంద్ర సంతోష్ కుమార్, బండిగారి శ్రీనివాస్ గౌడ్, ఎనుముల రవీందర్ రెడ్డి, శ్రీమతి యం. రాజేశ్వరి, ఆలయ అర్చకులు, సిబ్బంది, వాలంటీర్లు, భక్తుల సమక్షములో హుండీలు విప్పి లెక్కించగా రూ. 55,14,153/-లు ఆదాయము వచ్చాయి. విదేశీ కరెన్సీ కేనడా డాలరు 10, కువైట్ దీనార్ 1, యు.ఎస్. డాలర్లు 43, శ్రీలంక రూపాయలు 200, కతార్ రియాల్స్, 11, యు.కె. పౌండ్స్ 5, యు.ఏ.ఇ. దిర్హాం 10 వచ్చాయి. అనేవారు తెలపడం జరిగింది. కార్యక్రమంలో అధికారులు అర్చకులు ప్రజాప్రతితులు భక్తులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సూర్యగిరి ఎల్లమ్మ ప్రధాన రహదారి తొందరగా పూర్తి చేయాలి

### - కమిషనర్‌కి వినతిపత్రం

**మహేశ్వరం, జూలై 11(వార్త వేదిక సూర్య):** మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీలోని రావిరాల గ్రామంలో ఉన్నటువంటి శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవస్థానం కు వెళ్లే ప్రధాన రహదారి అతి తొందరగా పూర్తి చేయాలని తుక్కుగూడ మున్సిపల్ కమిషనర్,కి వినతి పత్రం అందజేయడం జరిగింది ఎందుకనగా బోనాల ఉత్సవం రావడంతో అమ్మవారి భక్తులు ఇబ్బందులు పడతారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కలిసి వినతి పత్రం అందజేశారు కోట గల రాజ్ కుమార్ సౌకుండ్ల యాదయ్య బోధ పాండురంగారెడ్డి మునుగని రాజు గోనమోని బాలరాజ్ ఎరుకలి రామస్వామి తోడేటి గోవర్ధన్ రెడ్డి నారాయణరెడ్డి బుసరా స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# నష్టపరిహారం అందే వరకు 'భూ' పోరాటం ఆగదు..

### ఆర్ డి ఓ కార్యాలయం ముందు నిరసన తెలిపిన ఫ్యాబ్ సిటీ భూనిర్వాసితులు

**మహేశ్వరం, జూలై 11(వార్త వేదిక సూర్య):** మహేశ్వరం నియోజక వర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఫ్యాబ్ సిటీలో భూములు కోల్పోయిన రావిర్యాల, జన్నాయి గూడ రైతులు.గత 22 సంవత్సరాలుగా రైతులు భూములు కోల్పోయి, ఉపాధి లేక ఆందోళన చెందుతున్నారు.సంవత్సరాల తరబడి అధికారుల చుట్టూ, ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరుగుతున్న ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం కందుకూరు ఆర్ డి ఓ కార్యాలయానికి దాదాపు 100 మంది రైతులు కార్యాలయానికి వెళ్లగా ఆర్ డి ఓ లేకపోవడంతో డి.టి ఆఫీసర్ రాజేశ్వరిని కలిసి రైతులు పడుతున్న గోస తెలిపారు.ఆర్ డి ఓ కు సమాచారం ఇవ్వగా ఈ రోజు కలవడానికి కుదరదు అనడంతో రైతులు ఆర్ డి ఓ కార్యాలయం ముందు రైతులకు న్యాయం చేయాలని నినాదాలు చేస్తూ నిరసన తెలుపడంతో సమాచారం అందుకున్న కందుకూరు పోలీసులు రైతులకు నచ్చజెప్పడంతో నిరసనను నిలిపివేసిన రైతులు ప్రభుత్వం భూములు కోల్పోయిన రైతులకు వెంటనే నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు.








# యువత చెడు దారులు పట్టకుండా చర్యలు తీసుకోవాలి

**- కలెక్టరెట్‌లో అధికారులతో సమీక్ష సమావేశం**

**- ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



**యాదాద్రి భువనగిరి జిల్లా, జూలై 11 (వార్తా వేదిక సూర్య):** యువత, విద్యార్థులు, ప్రజలు గంజాయి బారిన పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం.హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రోజు మినీ మీటింగ్ హాల్ లో జిల్లా లో గంజాయి నియంత్రణపై నిర్వహించిన సమావేశంలో డిప్యూటీ పోలీస్ కమిషనర్ అక్షాంక్ష్ యాదవ్, అడిషనల్ డిసిపి లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయిపై ఉక్కుపాదం మోపాలని పోలీస్, ఎక్సైజ్, డ్రగ్స్ఇన్స్పెక్టర్, వైద్య, విద్యా, అటవీ, ఆర్టీసీ, సంబంధిత అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చాలని అన్నారు. జిల్లాలో అవగాహన సదస్సులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. గంజాయి మీద దృష్టి పెట్టి, యువతను, విద్యార్థులను గంజాయి, ఇతర మత్తు పదార్థాల నుండి కాపాడాలన్నారు. యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిస కాకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. యువతకు వాటి వల్ల కలిగే నష్టాలపై వివరించాలని, ఎక్కువగా పాఠశాలలు, కళాశాలలు ఉన్న చోట నష్టాలపై ఎక్కువ ఫోకస్ పెట్టాలని అన్నారు. గంజాయి చాలా ప్రమాదకరమైనదని భవిష్యత్తును అంధకారంలోకి తీసుకువెళ్తుందనే విషయాలను యువతకు తెలియజేయాలన్నా రు. జిల్లాకు సరిహద్దు రాష్ట్రాల నుండి గంజాయి పదార్థాలు రాకుండా అన్ని చెక్ పోస్ట్ లలో గట్టి నిఘా పెంచి పటిష్ఠ చర్యలు చేపట్టాలని, జిల్లాలో గంజాయి పంట సాగును గుర్తించాలన్నారు.

రవాణా, అమ్మకాలపై ప్రత్యేక నిఘా పెట్టి మూలాలతో సహా గంజాయి రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్సైజ్ అధికారులు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు అవసరమైతే భవిష్యత్తును నాశనం చేసే గంజాయిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో లో చదివే పిల్లలకు డ్రగ్స్‌పై వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించాలన్నారు. తెలంగాణ సాంస్కృతిక కళాకారుల ద్వారా గంజాయిపై గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

డిప్యూటీ పోలీస్ కమిషనర్ అక్షాంక్ష్ యాదవ్ మాట్లడుతూ సంబంధిత అధికారులు అందరూ కార్యచరణ ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు.

డ్రగ్స్ నియంత్రణలో పోలీస్ శాఖ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ ల వద్ద గట్టి నిఘా ఉంచామని తెలిపారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో, గంజాయి, మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలపై యువతకు అవగాహన సదస్సులు నిర్వహించాలని అన్నారు. జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమాచారం అందించడంలో ప్రతి ఒక్కరి సహకారం అవసరం అన్నారు. కార్యక్రమంలో భువనగిరి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెంట్, విష్ణుమూర్తి, జిల్లా అటవీశాఖ అధికారి పద్మజ, జిల్లా అధికారి మనోహర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన అన్నం మల్లేశం





**సంస్థాన్ నారాయణపురం, జూలై 11(వార్త వేదిక సూర్య):** మండలంలోని మల్లారెడ్డిగూడెం చెందిన నిరుపేదలైన మబ్బు సంతోష భర్త గిరి . కుర్రి రాజు తండ్రి రాములు. అనిమల్ల శ్రీను. తండ్రి నాగయ్య నిరుపేద కుటుంబానికి చెందినవారు గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో నిర్మించుకోవడానికి కోసం ఆర్థిక స్తోమతు లేకపోవడం ద్వారా అన్నం మల్లేశం దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి ఒక్కొక్క కుటుంబానికి పదివేల రూపాయల చొప్పున మూడు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మల్లారెడ్డిగూడెం గ్రామ వాసినాయన నేను పుట్టిన ఊరికి సేవ చేయాలను సంకల్పంతో ముందుకు రావడం అదృష్టంగా భావిస్తున్నాను ఆపదలో ఉండే వారికి అనునిత్యం అండగా ఉంటూ వారి యొక్క సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేస్తానని తెలిపారు. కులాలు మరియు మతాలకు అతీతంగా సేవ చేయాలను సంకల్పంతో మంచి మార్గంలో గ్రామ ప్రజలను మరియు విద్యార్థు లను యువకులను ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకపోవాలని కోరుకుంటున్నాను భవిష్యత్తులో అన్ని వర్గాల ప్రజలు ఆర్థిక ఇబ్బందుల వల్ల బాధపడే అవసరం లేకుండా అన్ని విధాలుగా సహకరించడానికి ముందుకు వచ్చాను అని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మరియు యువకులు, తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి ఒక్కరూ కుటుంబ నియంత్రణ ప్రోత్సహించాలి

**రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి**

**భువనగిరి బస్టాండ్ అవరణలో ర్యాలీ**

**భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 11 (వార్తా వేదిక సూర్య):** జనాభా పెరుగుదల వలన కలిగే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు కుటుంబ నియంత్రణ ప్రోత్సహించాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి అన్నారు. శుక్రవారం రోజు ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఏరియా ఆసుపత్రి నుండి భువనగిరి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలో ఇప్పటికే భారతదేశం జనాభాలో మొదటి స్థానంలో ఉందని, దాదాపుగా 150 కోట్ల మంది ప్రజలతో భారతదేశం ముందుందన్నారు. ఈ విధంగా జనాభా పెరుగుట వలన మానవుల అవసరాలకు కావలసిన అనేకమైనటువంటి వనరులను సమకూర్చలేక భారతదేశము ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉంటుందన్నారు. విద్య, ఉద్యోగం, ఉపాధి, గృహం మరియు ప్రకృతి పరమైనటువంటి వనరులను సమకూర్చుకోలేక ఆర్థికంగా ఇబ్బంది పడే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజలకు జనాభా పెరుగుట వలన కలిగే ఇబ్బందులను తెలియజేస్తూ ప్రజలలో ఒక అవగాహన కల్పించి జనాభా నియంత్రణకు కృషి చేయాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.మనోహర్ మాట్లాడుతూ జనాభా పై వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అందరూ ముఖ్య పాత్ర పోషించాలని, జనాభా పెరుగుదల వలన కలిగే నష్టాలు గూర్చి ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. ఒక్క సంతానంతో కుటుంబ నియంత్రణకు ప్రజలను ప్రోత్సహించాలని, స్పేసింగ్ మెథడ్ గురించి ప్రజలలో అవగాహన కల్పించి వారికి మోటివేషన్ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ పాండు, ప్రోగ్రామ్ ఇంచార్జి డాక్టర్ యశోద, ప్రోగ్రాం అధికారులు, హెల్త్ ఎడ్యుకేటర్స్, ఎం.పి.హెచ్.ఓ లు, సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో బుక్స్, సీసీ కెమెరాలు, బూట్ల పంపిణీ చేసిన అన్నం మల్లేశం





**సంస్థాన్ నారాయణపురం, జూలై 11(వార్త వేదిక సూర్య):** మండలంలోని మల్లారెడ్డిగూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటుబుక్కు. బూట్ల. సీసీ కెమెరాలను పంపిణీ చేసిన దాత అన్నం మల్లేశం ఆధ్వర్యంలో సుమారు 15 నుండి20 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. చిన్నప్పటినుండి ఇక్కడే విద్యాభ్యాసాన్ని ఈ పాఠశాల నుండి చదువుకొని మంచి మార్గంలో నడుచుకుంటూ భవిష్యత్తు తరానికి విద్యార్థులను ఉన్నత స్థాయి శిఖరాలకు ఎదగాలని నా యొక్క సహకారం అందించడం జరుగు తుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ. పాఠశాల విద్యాబుద్ధులతో పాటు చక్కటి సంస్కారాన్ని నేర్పుతుంది గురువు తన ఐక్యత భావంతో నేర్పించినటువంటి ఈ విద్యను విద్యార్థులు సక్రమంగా చదివి మంచి మార్కులు సంపాదించి మన గ్రామానికి మన గ్రామ ప్రజలకు మంచి పేరు తీసుకుని రావాలి. చదువుతున్న విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తూ ఒకరికి ఒకరు పోటీ తత్వంతో చదవాలి. అప్పుడు చదువు యొక్క విలువ గొప్పతనం శ్రమ అర్థమవుతుంది. ఒకరు అన్నం పెడితే ఒక్కరోజు తిని మరిచిపోతారు కానీ చదువు అనేది శాశ్వతంగా నీతోనే ఉంటుంది. నలుగురులో మాట్లాడే విధానాన్ని నలుగురికి ఉపయోగ పడే విలువలని ఇస్తుంది. ప్రతి విద్యార్థి చదువు కోసం కృషి చేయాలి విజయం సాధించాలని కోరారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. యాదిరెడ్డి,ఉపాధ్యాయులు ఎస్.సంజీవ కుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, సిబ్బంది గ్రామ ప్రజలు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# తెలంగాణ వీవర్స్ సర్వీస్ సెంటర్‌కు జాతీయ అవార్డు

**రీజినల్ హెడ్ ఆఫీసర్ అరుణ్ కుమార్‌కు ఘన సన్మానం**



**భూదాన్ పోచంపల్లి, జూలై 11 (వార్తా వేదిక సూర్య):** దక్షిణ భారతదేశ రీజియన్ పరిధిలోని హైదరాబాద్ వీవర్స్ సర్వీస్ సెంటర్‌కు కేంద్ర జోలి మంత్రిత్వ శాఖ 2024 -25 సంవత్సరానికిగాను స్కీమాటిక్ ఇంటర్వెన్షన్ ప్రొడక్ట్ అండ్ డిజైన్ డెవలప్మెంట్ జాతీయ అవార్డు ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో విజయవంతంగా అమలు, కావడంతో చేనేత డిజైన్లను అభివృద్ధి చేసినందుకుగాను దేశంలోనే ఉత్తమ సర్వీస్ సెంటర్ తో పాటు ఉత్తమ అధికారిగా హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ రీజనల్ హెడ్ ఆఫీసర్ ఎస్. అరుణ్ కుమార్‌కు అవార్డు ప్రకటించింది. ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగే కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపతి చేతుల మీదుగా అవార్డు అందుకొనున్నారు. శుక్రవారం హైదరాబాదులో నేషనల్ మెరిట్ సర్టిఫికెట్ హోల్డర్, పోచంపల్లి టై అండ్ డై ట్రస్ట్ చైర్మన్ తడక రమేష్ కార్యాలయంలో అరుణ్ కుమార్ తో పాటు సిబ్బందిని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా తడక రమేష్ మాట్లాడుతూ వీవర్స్ సర్వీస్ సెంటర్ ద్వారా ఇక్కత్ వస్త్ర రంగానికి మరింతగా అభివృద్ధి చేసి చేనేత కార్మికుల జీవన భృతిని పెంచాలని కోరారు. వీవర్స్ సర్వీస్ సెంటర్ ద్వారా కేంద్ర పథకాలను ప్రతి ఒక్క చేనేత కార్మికుడికి అందించి లబ్ధి చేకూరేలా మరిన్ని సేవలను అందించాలని కోరారు.



## నూతన ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించిన జలంధర్ రెడ్డి



**వలిగొండ, జూలై 11 (వార్త వేదిక సూర్య):** వలిగొండ నూతన ఎంపిడిఓ గా శుక్రవారం జలంధర్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అందరి సహకారంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేద ప్రజలకు అందే విదంగా కృషి చేస్తానని అన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు, నోటు పుస్తకాలు పంపిణి

**వలిగొండ, జూలై 11 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని పహిల్వాన్ పురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు హైదరాబాద్ లోని వైశ్య భవన్ వారి సౌజన్యంతో 38,325 విలువగల బ్యాగులు, నోటుపుస్తకాలు, జామెట్రీ బాక్సులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమంగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రవీంద్రనాద్ గుప్తా, బలరాం, పాండురంగం, అనురాధ, జ్యోతిలక్ష్మి,మహాలక్ష్మి, కస్తూరి, కేశవ లాల్, అరుంధతి, సరిత, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.




## గురుకుల పాఠశాల భవనానికి స్థల పరిశీలన

**వలిగొండ, జూలై 11 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని లోతుకుంట గ్రామంలో గతంలో మంజూరు అయిన బిసి వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాలకు నూతన పక్కా భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. పాఠశాల భవన నిర్మాణానికి అనువైన స్థలం కోసం శుక్రవారం లోతుకుంటలోని ప్రభుత్వ భూమిని జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి పరిశీలించారు. ఆయనతోపాటు స్థానిక తహశీల్దార్ దశరథ, ఆర్ ఐ కరుణాకర్ రెడ్డి, సర్వేర్ బిక్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాంపల్లి మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

**నాంపల్లి, జూలై 11(వార్త వేదిక సూర్య):** నల్గొండ జిల్లా నాంపల్లి మండలం లో ఆశ వర్కర్ల సమస్యల సాధన కోసం కనీస వేతనం 26000 ఇవ్వాలని పని ఒత్తిడిని తగ్గించాలని తదితర సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఆశా వర్కర్స్ నాంపల్లి మండల కేంద్రంలో సిఐటియు కార్యాలయంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది సిఐటియు జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ఆధ్వర్యంలో నూతన మండల కమిటీ గౌరవ అధ్యక్షుడిగా నాంపల్లి చంద్రమౌళి ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలుగా రామావత్ కవిత, ప్రధాన కార్య దర్శిగా ఏదుళ్ళ సునీత, కోశాధికారిగా కోరే లలిత, ఉపాధ్యక్షురాలుగా బొడ్డుపల్లి రజిత, బలుసుల శంకరమ్మ, సహాయ కార్యదర్శిలుగా బుడిగపాక యశోద, కురిపాటి ఇందిరమ్మ, మరో 14 మంది సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట

**తేదీ : 11/07/2025, శుక్రవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 13,24,771/-**

**శ్రీ స్వామి వారికి 450 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 22,500/- |
| ప్రధాన బుకింగ్ | - | 68,450/- |
| కైంకర్యములు | - | 500/- |
| సుప్రభాతం. | - | 6,300/- |
| బ్రేక్ దర్శనం. | - | 1,04,400/- |
| వ్రతాలు | - | 21,500/- |
| వాహన పూజలు | - | 6,500/- |
| VIP దర్శనం | - | 1,20,000/- |
| ప్రచారశాఖ | - | 8,300/- |
| పాతగుట్ట | - | 11,160/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 1,72,000/- |
| యాదఋషి నిలయం | - | 34,120/- |
| సువర్ణ పుష్పార్చన | - | 38,200/- |
| శివాలయం | - | 12,500/- |
| శాశ్వత పూజలు | - | 45,000/- |
| పుష్కరిణి | - | 550/- |
| ప్రసాదవిక్రయం | - | 5,53,630/- |
| లాకర్స్ | - | 340/- |
| అన్నదానం | - | 98,821/- |
| ప్రసాద వితరణ | - | ---- |
| గోశాల | - | ---- |
| ఇతరములు | - | ---- |






www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## విష జ్వరాలు ప్రబలకుండా
# దోమల నివారణకై పిచికారి

**మోత్కూరు, జూలై 11(వార్త వేదిక సూర్య):** మున్సిపల్ ప్రజలు విష జ్వరాలు ప్రబలకుండా మున్సిపల్ పరిధి లోని 12వ వార్డులో శుక్రవారం నాడు మున్సిపల్ సిబ్బంది దోమల మందుతో పిచికారి”ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ కే.సతీష్ కుమార్ మాట్లాడుతూ దోమల నివారణ కొరకు పట్టణంలో ఉన్న అన్ని వార్డులలో దోమల పిచికారి”ని చేస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ వీరస్వామి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## గురు పౌర్ణమి సందర్బంగా గురువులను సన్మానించిన
# బీజేపీ మండల అధ్యక్షుడు యేల్లంల శ్రీధర్ రెడ్డి

**మోటకొండూరు,జూలై 11(వార్త వేదిక సూర్య):** గురు పౌర్ణమి సందర్భంగా బీజేపీ మోటకొండూర్ మండల అధ్యక్షులు యేల్లంల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మూట కొండూర్ మండల కేంద్రంలోని ప్రాధమిక పాఠశాలలో గురువులను శాలువాతో సన్మానించడం జరిగింది. పాఠశాలలో కావలసిన మౌలిక వసతులకు తనవంతు సహాయ సహకారలు అందిస్తానని తెలియచేయడం జరిగింది.. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్ర శేఖర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు తండ కృష్ణ, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మల్గ



అశోక్, కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి పాశం కృష్ణ రెడ్డి, మండల కోశాధికారి సుల్తాన్ మహేందర్, బూత్ అధ్యక్షులు జీవికపల్లి శ్రీను, భూమాండ్ల మురళి, పాశం శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్‌పాత్ సి.సి.నిర్మాణ పనులను మున్సిపల్ కమీషనర్ పరిశీలన

**మోత్కూరు, జూలై 11(వార్త వేదిక సూర్య):** మున్సిపల్ పరిధిలోని పాత బస్టాండ్ ప్రాంతంలో ఫుట్ పాత్ సిసి రోడ్ల నిర్మాణ పనులను శుక్రవారం నాడు మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



ఫుట్ పాత్ పనులను త్వరిత్వరగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా వేసిన రైతు బోరున సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు

**మోత్కూరు, జూలై 11(వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మండలం అనాజిపురం గ్రామంలో కుమ్మరి కుంట్ల శేఖర్ రెడ్డి, హానీష్ రెడ్డి. రైతులు తన వ్యవసాయ భూమి ప్రక్కన బండ మల్లయ్య అనే రైతు ప్రభుత్వ నిబంధనలకు (వాల్టా చట్టం) విరుద్ధంగా వేశారని, గత రెండు నెలలు తాము అధికా







రులకు చెప్పిన పట్టించుకోకపోవడంతో ఈ నెల 10న రైతులు మోత్కూరు తహశీల్దార్ కార్యాలయం ముందు ఆత్మహత్యయత్నం చేయడంతో వెంటనే స్పందించిన తహశీల్దార్ జ్యోతి రైతు మల్లయ్య బోరును ఈ నెల 11న మండల రెవెన్యూ అధికారులను సీజ్ చేయాలని ఆదేశించడంతో శుక్రవారం నాడు మల్లయ్య బోరు ను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు ఈ సందర్భంగా రెవిన్యూ అధికారులు మాట్లాడుతూ నిబంధన విరుద్ధంగా ఎక్కడ బోరు వేసిన సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ.శ్రీనివాస్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మోత్కూరు నూతన ఎస్.ఐ.గా సతీష్ బాధ్యతలు స్వీకరణ

**మోత్కూరు, జూలై 11 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు పోలీస్ స్టేషన్ కు నూతనంగా నియమితులైన ఎస్.ఐ. కొంపల్లి సతీష్ శుక్రవారం నాడు పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ శాఖలో పి.ఎస్.ఐ.గా క్రమశిక్షణ నిబద్ధత పనిచేసిన సతీష్ కు మోత్కూరు ఎస్.ఐ.గా ఇదే తొలి పోస్టింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతన ఎస్.ఐ. సతీష్ విలేకరులతో మాట్లాడుతూ ప్రజల సమస్యలు ఏదైనా ఉంటే తనను నేరుగా సంప్రదించవచ్చని అన్నారు. నేరాలు నియంత్రణ పాటు యువతలో చట్ట పాలనపై అవగాహన పెంచడమే తమ ధ్యేయమని పేర్కొన్నారు. మోత్కూరు మండలాన్ని జిల్లాలోనే శాంతియుతంగా,నేర రహితంగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తానని తెలిపారు.



# స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే దమ్ములేని రేవంత్ సర్కార్

## సమావేశంలో పాల్గొన్న కేఎచ్ఆర్

**ఆత్మకూరు (ఎం), జూలై 11(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలోని ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో భారత రాష్ట్ర సమితి మండల పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు బీసుచందర్ గౌడ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్ కోటా 42 శాతం బిల్లు పార్లమెంటులో ఆమోదింపజేసి, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని అలా చేయకుండా రాష్ట్ర మంత్రివర్గం చే ఆర్డినెన్స్ తీసుకువచ్చిన తెలంగాణలోని బీసీలను మరియు అన్ని వర్గాల ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం ని బిఆర్ఎస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కెహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి,జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి,



కోరే బిక్షపతి, మాజీ ఎంపీటీసీ యాస కవిత, మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ, యువజన, విద్యార్థి విభాగం అధ్యక్షులు ప్రతి కంఠం శాంతన్ రాజు, చుంచు నాగరాజు, సింగారం మాజీ ఎంపిటిసి పల్లెర్ల సత్యనారాయణ, కొరటికల్ మాజీ సర్పంచ్ యాదగిరి గౌడ్, మండల ఉపాధ్యక్షులు గుద్దేటి శ్రీనివాస్,యువజన విభాగం ప్రధాన కార్యదర్శి దుంప పరుశురాములు, సీనియర్ నాయకులు నాతి స్వామి గౌడ్, మహేందర్ రెడ్డి, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల విజయ్, విద్యార్థి నాయకులు గడ్డం సతీష్, నాతి మల్లికార్జున్, యాట మల్లేష్, ఎర్ర నవీన్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అదాని కంపెనీకి అనుమతులు ఇవ్వద్దని సంతకాల సేకరణ

**రామన్నపేట, జూలై 11(వార్త వేదిక సూర్య):** ఆదాని లాజిస్టిక్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ వారికి రామన్నపేట మండల కేంద్రంతోపాటు కొమ్మాయిగూడెం మరియు సిరిపురం గ్రామాల మధ్య గల సర్వే నెంబర్లలలో 575,619, 593, 594,592, 728,585,586,587,588, 589,590, 108,131, 132,130,135, 448,449, 450,451, 452,453,447, 446,443,442,441,444, 445, ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దని, కాలుష్య కంపెనీ ఏర్పాటుకు ప్రయత్నిస్తే సహించేది లేదని రామన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలో అదాని లాజిస్టిక్ కంపెనీ లిమిటెడ్ వారికి ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దని మండల కేంద్రంలో వేయి సంతకాల సేకరణ కార్యక్రమంను చేపట్టారు. అనంతరం సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్, ఎంపీడీవో, రామన్నపేట గ్రామపంచాయతీ కార్యదర్శికు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ ఎంపిటిసీ, పర్యావరణ పరిరక్షణ వేదిక కోకన్వీనర్ ఎండి రెహాన్ మాట్లాడుతూ.. అదాని లాజిస్టిక్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఆన్లైన్లో కంపెనీ ఏర్పాటుకు దరఖాస్తు



చేసుకోవడం జరిగింది. కానీ వారు ఎలాంటి కంపెనీ పెడుతున్నారో స్పష్టంగా దరఖాస్తులో పేర్కొనలేదు. అదాని గ్రూప్ వారు గతంలో కూడా డిపిండిషియా ఇన్ఫ్రస్ట్రక్చర్ కంపెనీతో లీజ్ తీసుకున్నారు. అలా లీజు తీసుకున్న స్థలంలో అదాని గ్రూప్ వారు అంబుజా సిమెంట్ కంపెనీ పెడతామని కాలుష్య మండలితో గత సంవత్సరం 2024 అక్టోబర్ 23న ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం జరిగింది. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో రామన్నపేట మండల ప్రజలు పాల్గొని అధాని గ్రూప్ వారికి అంబుజా సిమెంట్ కంపెనీ పెట్టవద్దని మా కుమ్మడిగా వ్యతిరేకించడం జరిగింది. ఇప్పుడు తిరిగి అధాని గ్రూప్ వారు లాజిస్టిక్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ పేరుతో ఆన్లైన్ లో దరఖాస్తు చేయడం జరిగింది. కానీ ఏ కంపెనీ ఏర్పాటు చేస్తున్నారన్నది తెలియపరచలేదు. అదాని గ్రూప్ కంపెనీ వారు ఏ కంపెనీ ఏర్పాటు చేస్తున్నారో ప్రజలకు గ్రామసభ ఏర్పాటుచేసి తెలియపరచాలని డిమాండ్ చేశారు.

కాలుష్యకారక కంపెనీలకు ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. కాబట్టి కాలుష్య కారక ఎలాంటి కంపెనీలకు మండలంలో అనుమతులు ఇవ్వవద్దని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు జింకల ప్రభాకర్, గోదాసు పృథ్వీరాజ్, జెల్లవెంకటేశం, వనం చంద్ర శేఖర్, ఎండి జమీరొద్దీన్, ఎండి అక్రమ్, పెద్ద గోని వెంకటేశం, బొడ్డు సాలయ్య, ఎండి నాసర్, కోట సుధాకర్, కూనూరు కృష్ణ, గొలుసుల ప్రసాద్, కొమ్ము శేఖర్, లెంకల ప్రవీణ్, దేవిడ్ శేఖర్, మోటె రమేష్, ఎండి మన్సూర్, నోముల ప్రవీణ్, మిర్జా ఇనాయత్ బేగ్, మినుముల సందీప్, అస్లం బేగ్, మోటె మహేష్, ఎండి కరీం, గురుకు శివ, అజర్, లవణం సాయి, నిజామొద్దీన్, గంగాపురం శంకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతో సామాజిక న్యాయం

**రామన్నపేట, జూలై 11(వార్త వేదిక సూర్య):**
తెలంగాణ ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సీ ఎం రేవంత్ రెడ్డి కేబినెట్ సమావేశంలో నిర్ణయించడం పై హర్షం వ్యక్తం చేస్తూ, రామన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ టౌన్ నాయకులు, కార్యకర్తలు, బీ సీ నాయకులు సంబురాలు నిర్వహించారు. సామాజిక న్యాయంతోనే అభివృద్ధి సాధ్యమని బలహీన వర్గాల హక్కుల సాధన కోసం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని, ఎన్నికల ప్రణాళికలో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ తెర పైకి తీసుకు వచ్చామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కుల గణన చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని చేసేందుకు రాష్ట్ర శాసన సభలో తీర్మానం చేసి ఆమోదించడంతోపాటు శాసన మండలి లో ఆమోదం చేసి కేంద్రానికి పంపినారు. బలహీన వర్గాల ప్రజలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సీ ఎం రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి నివేదించారనీ, బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు

9 వ షెడ్యూల్‌లో చేర్చాల్సిన బాధ్యత కేంద్రం పై ఉండగా, చలనం లేదు. ఏ బిల్లు పై అయినా మూడు నెలల్లోపూ నిర్ణయం చెప్పాలనీ సుప్రీమ్ కోర్టు తీర్పు చెప్పిన నేటికి కేంద్రప్రభుత్వం తన వైఖరి ప్రకటించలేదన్నారు. చట్టపరంగా బలహీన వర్గాల జనాభా పరంగా హక్కులు కల్పించేలా కృషి చేయాలి. బీసీ రిజర్వేషన్ పెంపుపై భారత సమాజం హర్షం వ్యక్తం చేస్తుంది. రాహుల్ గాంధీ ఆలోచన విధానం బలహీన వర్గాల ప్రజలకు హక్కులు కల్పించేలా ఎన్ని కుట్రలు చేసినా రిజర్వేషన్ అమలు ఆగేది లేదు అని స్పష్టం చేశారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరుద్దీన్ జిల్లా కాంగ్రెస్ నాయకులు జింకల ప్రభాకర్ గోదాస్ పృద్విరాజ్ వనం చంద్రశేఖర్ మహమ్మద్ రెహాన్ జిల్లావెంకటేశం మండల నాయకులు మహమ్మద్ అక్రం మొహమ్మద్ నాసర్ కోట సుధాకర్ లెంకల ప్రవీణ్



బొడ్డు సాలయ్య మహమ్మద్ బషీర్ దౌల మోటి రమేష్ మోటి మహేష్ కొత్తపెల్లి అబ్రహం కుమార్ ఆమోద లక్ష్మణ్ గురువు శివ మినముల సందీప్ ఎండి కరీం గర్దాస్ సురేష్ వెంకటేష్ మల్లేష్ నోముల ప్రవీణ్ అస్లాం బేక్ ఇనాయతుల్లా బేక్ గొలుసుల ప్రసాద్ కొమ్ము శేఖర్ మొహమ్మద్ అజార్ పురే శేఖర్ మొహమ్మద్ రిజ్వాన్ ముద్దపురి ఐలయ్య రామచంద్ర రెడ్డి లవణం సాయి గంగాపురం శంకర్ మహమ్మద్ మన్సురలి కక్కిరేణి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ ఎస్ఏ డాక్టర్ సంపత్ కుమార్‌ను కలిసిన మాజీ మండల అధ్యక్షులు ఏపూరి సతీష్

**సంస్థాన్ నారాయణపురం, జూలై 11(వార్త వేదిక సూర్య):**
కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి నిరంతరం శ్రమిస్తున్న. కార్యకర్తలకు భవిష్యత్తులో గుర్తించి పదవులను ఇస్తుంది. భువనగిరిలో ఏఐసీసీ ముఖ్య కార్యకర్తల సమావేశం రాష్ట్ర ఇన్చార్జి ఎస్ ఏ డాక్టర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏపూరి సతీష్ తెలిపారు.

పార్టీలు బలోపేతం చేయడానికి అహర్నిశలు పనిచేసిన కార్యకర్తలను గుర్తించి స్థానిక సంస్థల ఎలక్షన్లలో అవకాశాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు అన్నారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల మేరకు 66 పథకాలను అమలుపరుస్తున్న తరుణంలో ప్రజలకు అవగాహన సదస్సు కల్పిస్తూ ప్రజలకు పథకాలు అందే విధంగా గ్రామాల అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం



చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు నారాయణపురం మండల అధ్యక్ష పదవికి మాజీ మండల అధ్యక్షులు ఏపూరి సతీష్ ఏఐసీసీ రాష్ట్ర ఇన్చార్జి డాక్టర్ సందీప్ గారికి మళ్లీ దరఖాస్తు చేసుకోవడం జరిగింది గతంలో చేసిన అనుభవం ప్రకారంగా అధ్యక్ష పదవిని ఇచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు మండలంలోని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖలను బలోపేతం చేయడానికి కృషి చేస్తూ ఎంపీటీసీ జడ్పిటిసి సర్పంచులు వార్డ్ నెంబర్లను గతంలో అత్యధిక సంఖ్యలో గెలిపించిన చరిత్ర ఉంది కనుక మళ్ళీ ఇచ్చే అవకాశం ఉన్నదని తెలిపారు మాజీ మండల అధ్యక్షులు అక్బర్ అల్లి మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం రేవంత్ రెడ్డి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని కట్టుబడి ఉంటూ పార్టీని ప్రతిష్టను కాపాడుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ప్రత్యేక శ్రద్ధ కార్యక్రమాలు తీసుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో అంతటి స్వామి విష్ణు తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలి

## రాష్ట్ర మంత్రి వర్గ నిర్ణయం పట్ల హర్షం

**మోత్కూరు, జూలై 11(వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో కుల గణన సర్వే ఆధారంగా రానున్న స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం పట్ల బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు దాటిన బీసీలు ఇంకా పేదరికం, ఆకలి, నిరుద్యోగం, నయవంచన, దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు బీసీలను రాజకీయంగా వాడుకొని పదవులలో అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.2023 అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ బీసీలకు సముచిత స్థానం కల్పిస్తామని ఇచ్చిన మాటను అమలులోకి తీసుకురావడం హర్షించదగ్గ విషయమన్నారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకు శ్రీకారం చుట్టిన రాష్ట్ర మంత్రివర్గానికి, ముఖ్యమంత్రికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి పక్షాన శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్‌కు వినతి పత్రం

## పాక మల్లేష్ యాదవ్‌కు రాష్ట్ర షెప్ అండ్ గోట్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఇవ్వాలి

**భూదాన్ పోచంపల్లి, జూలై 11(వార్త వేదిక సూర్య):** జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో పార్టీ సంస్థాగత ఎన్నికల ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జిగా నియమితులైన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్‌ను పోచంపల్లి మండలానికి చెందిన నాయకులు నాయకులు శుక్రవారం కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. పోచంపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ కు రాష్ట్ర షెప్ అండ్ గోట్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా నాయకులు మలిపెద్ది అంబరీష్ రెడ్డి, గోరంటి శ్రీనివాస్ రెడ్డి, మన్నెం వెంకట్ రెడ్డి, ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, దాసర్ల



జంగయ్య, పడాల సతీష్ చారి , ఉడతల సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కరే ముద్దు... ఇద్దరే హద్దు

## - డాక్టర్ కట్టా విజయ్...




**మోటకొండూరు, జూలై 11(వార్త వేదిక సూర్య):** ప్రపంచ జనాభా దినోత్సవ సందర్భంగా మోటకొండూరు పిహెచ్‌సి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పిహెచ్సి నుండి అంబేద్కర్ విగ్రహంవరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం చిన్న కుటుంబం చింతలేని కుటుంబం, ఒక్కరే ముద్దు ఇద్దరే హద్దు, పరిమిత కుటుంబం- అపరిమిత ఆనందం, అధిక జనాభా అనర్థాలకు మూలం, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం, అధిక జనాభా పెరుగుదల మానవ ప్రగతికి అరుగుదల, బిడ్డ బిడ్డకు ఎడం తల్లి బిడ్డకు వరం వంటి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు . ఈ సందర్భంగా డాక్టర్ కట్ట విజయ్ మాట్లాడుతూ అధిక జనాభా వలన కూడు,గూడు,గుడ్డ, విద్యా ఉద్యోగం వంటి అనేక అంశాలకు ఇబ్బంది పడే అవకాశం ఉంటుందని అన్నారు .ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది హెచ్ఈఓ నరసింహ, సూపర్వైజర్ అంజుమ్, సందీప్, సురేష్, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.






## శుభకార్యంలో పాల్గొన్న పసునూరి యుగంధర్ రెడ్డి

దేవరకొండ, జూలై 11 (వార్తా వేదిక సూర్య): కొండమల్లేపల్లి పట్టణంలో సాయి కృప ఫంక్షన్ హాల్ నందు అందుగుల శిరీష & పరమేష్ దంపతుల కుమార్తె హేమ నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొడిదాల వెంకటయ్య, వస్కుల శ్రీను, వస్కుల వెంకటేష్, వస్కుల రాజశేఖర్, మాధవ్, వెంకటయ్య, అంజి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## నేనావత్ గోవింద్ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ, జూలై 11(వార్తా వేదిక సూర్య): కొండమల్లేపల్లి మండలంలోని వద్య తండా గ్రామ పంచాయతీ పరిధిలోని మంజ్య తండాకు చెందిన నేనావత్ గోవింద్ నాయక్ నిన్న మరణించిన విషయం తెలుసుకొని నేడు వారి స్వగృహంలో నేనావత్ గోవింద్ నాయక్ గారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రభుత్వం



నుంచి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారితో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ సర్పంచులు దొండేటి మల్లా రెడ్డి, అనంతగిరి,మాజీ ఉప సర్పంచ్ లక్కు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## దొంతినేని భగవంతురావు కుటుంబసభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ, జూలై 11(వార్తా వేదిక సూర్య): డిండి మండల పరిధిలోని రుద్రాయి గూడెం గ్రామానికి చెందిన దొంతినేని భగవంతు రావు గత కొన్ని రోజుల క్రితం మరణించగా నేడు వారి స్వగృహంలో రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారితో కలిసి దొంతినేని భగవంతు రావు గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ



ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జార్జి రెడ్డి పిడిఎస్‌యు నల్గొండ జిల్లా అధ్యక్షునిగా కళాచారి ఎన్నిక

దేవరకొండ, జూలై 11(వార్తా వేదిక సూర్య): నల్లగొండ జిల్లా జాజిరెడ్డి పిడిఎస్ యు విద్యార్థి నాయకుడిగా దేవరకొండ నియోజకవర్గం ఉమ్మడి పీఏ మండలం భీమనపల్లి గ్రామానికి చెందిన బొడ్డుపల్లి కళాచారి, మదారిగూడెంకి చెందిన కుందారపు రాకేష్ ని నల్లగొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా నియమించినట్లు నల్గొండ కేంద్రంలోని కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి జూనియర్ కాలేజీలో జరిగిన జార్జి రెడ్డి పిడి ఎస్ యు నల్గొండ జిల్లా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర జార్జి రెడ్డి పిడిఎస్‌యు అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ఎస్ నాగేశ్వరరావు, సుమంత్ తెలిపారు,



సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ రాబోయే తరాలలో విద్యార్థులు భవిష్యత్తును వాళ్ళ హక్కులను కాపాడే విధంగా జార్జి రెడ్డి ఆశయాలతో రూపుదిద్దుకున్న విద్యార్థి సంఘం రాష్ట్రంలోని శక్తివంతమైన విద్యార్థి సంఘంగా మారనుందని,విద్యార్థుల సమస్యల పట్ల జార్జి రెడ్డి పి డి ఎస్ యు ముందు ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వాళ్ళు అన్నారు. ఈ కార్యక్రమంలో జార్జి రెడ్డి పిడిఎస్‌యు గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి అంజి, నూతనంగా ఎన్నుకోబడినరు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వీరేశం చొరవతో వాటర్ ప్లాంట్ సమస్యను పరిష్కారం

చిట్యాల,జూలై 11(వార్తా వేదిక సూర్య): వెలిమినేడు హైవే రోడ్డు కాలనీ లో గత కొన్ని నెలలుగా పనిచేయకుండా వున్న వాటర్ ప్లాంట్ ను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం చొరవతో గ్రామ పంచాయతీ తరపున మరమ్మతులు చేసి వినియోగం లోకి తేవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలిమినేడు సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి జెల్లా అమరేందర్ గారు, పంచాయతీ కార్యదర్శి తాటికొండ లింగస్వామి గారు, తాజా మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ గారు, పాలసంఘం చైర్మన్



మారగోని యాదయ్య గారు,మాజీ వార్డు సభ్యులు ఏనుగు పద్మా రెడ్డి గారు, అంశాల సత్యనారాయణ, కాటం సత్తయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్‌తోనే సాధ్యం..

- చరిత్రలో నిలిచిపోయే నిర్ణయం
- తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం
- స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు.
- బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం.
- పంచాయతీరాజ్ చట్టం 2018కి సవరణలు చేయాలని,త్వరలోనే ఆర్డినెన్స్ జారీ చేయాలని నిర్ణయం
- రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం.
- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





దేవరకొండ, జూలై 11(వార్తా వేదిక సూర్య): స్థానికసంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్‌లో ఆమోదం పొందిన సందర్భంగా శుక్రవారం దేవరకొండ పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి, ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క, ఎంపీ రఘువీర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాల వేసి నివాళి అర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఇప్పటికే చట్టం చేసింది అని తెలిపారు.

ఫిబ్రవరి 4.2024 నుండి కుల గణన సర్వే చేస్తామని నిర్ణయం నుండి నివేదిక వరకు 2025 ఫిబ్రవరి 4న కుల గణన ఆమోదం చేసుకొని రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసుకున్నాం అని అన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని అన్నారు. పలు పార్టీలు రాజకీయాలకు పరిమితం అవుతూ పార్టీలు మాటలకే పరిమితం కాకుండా బీసీల 42 శాతం రిజర్వేషన్లకు మద్దతు ఇవ్వాలి అని అన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర సందర్భంగా సామాజిక న్యాయం చేయాలని జిత్నే అబాధి ఉత్నే ఇసేదారీ అని కుల గణన సర్వే చేసుకున్నాం అని పేర్కొన్నారు.

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్‌గా ఎంపెరికల్ డేటా సేకరించింది అని అన్నారు. కేబినెట్ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డికి కేబినెట్‌కు బీసీల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

స్థానిక సంస్థల 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ కో ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

దేవరకొండ, జూలై 11(వార్తా వేదిక సూర్య): 2023 సాధారణ ఎన్నికలలో బీసీలకు స్థానిక ఎన్నికలలో 42% రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక సంస్థలో బీసీలకు 42% రిజర్వేషన్‌ల ఆర్డినేన్స్ తెచ్చినందుకు యువజన కాంగ్రెస్ దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు హరికృష్ణ కిన్నెర ఆధ్వర్యంలో శుక్రవారం నాడు చందంపేట మండల కేంద్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ చిత్రపటాలకు చందంపేట మండల కేంద్రంలో,పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెనుకబడిన తరగతుల వారికి పార్టీ పరంగా, ప్రభుత్వం పరంగా ప్రాధాన్యతనిస్తుందన్నారు. గత



బిఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వం బీసీలను ఓట్లకోసం వాడుకున్నారేతప్పా, వాళ్ళ అభ్యున్నతి కోసం పాటు పడలేదు అన్నారు.

ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ నోముల మల్లయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ సాధిక్, మాజీ సర్పంచ్ లు కాకునూరి రంగయ్య గౌడ్, దొండేటి మల్లారెడ్డి, గోసుల అనంతగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు ఎడ్ల రాములు యాదవ్, సీనియర్ నాయకులు ఎండీ కరీం, ఎండీ నసీర్, మండల యూత్ కాంగ్రెస్ మీడియా సోషల్ అధ్యక్షులు ఎడ్ల గిరి యాదవ్,యుత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మాతంగి హరికృష్ణ, గాజులపల్లి శ్రీనివాసులు, పగిడిమర్రి భాస్కర్, సురేష్, విక్రమాచారీ, మాతంగి వెంకటయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కొండమల్లేపల్లి పట్టణంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

దేవరకొండ, జూలై 11 (వార్తా వేదిక సూర్య): భారతీయ జనతా పార్టీ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడు భూతరాజు భరత్ కుమార్ వారి ఆధ్వర్యంలో సోలార్ బదిరుల ఆశ్రమం పాఠశాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ పార్లమెంట్ కన్వీనర్ నక్క వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ కార్యకర్త స్థాయి నుండి కేంద్ర మంత్రిగా ఎదిగినటువంటి బండి సంజయ్ అన్నగారు ప్రతి ఒక్క కార్యకర్తకు మార్గదర్శకం ఇలాంటి అవకాశం కేవలం భారతీయ జనతా పార్టీలోనే ఉంటుంది మిగతా ఏ పార్టీలో ఉండదు అని చెప్పడం జరిగింది రాబోయే రోజుల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాబోతుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యువమోర్చ రాష్ట్ర నాయకులు మహేష్ గౌడ్ గారు జిల్లా కౌన్సిల్ సభ్యులు మల్లేష్ యాదవ్ మాజీ నాంపల్లి మండల అధ్యక్షులు శ్రీశైలం సతీష్ చందు వశ్య నాయక్ విజయ్ శివ రాంబాబు కొండల్ వెంకీ తదితరులు పాల్గొన్నారు.




# బ్లాక్ స్పాట్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**ప్రమాదాలకు గల కారణాలు సంబంధిత అధికారులతో చర్చించి ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి**

నల్లగొండ,జూలై 11(వార్తా వేదిక సూర్య): జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా నలగొండ జిల్లా ఎస్పీ నిత్యం ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించారు, ప్రజల విలువైన ప్రాణాలు కాపాడుటకు చర్యలు చేపడుతున్నారు, ప్రమాదాలకు గల కారణాలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ నివారణ చర్యలు తీసుకుంటు న్నారు. జిల్లాలోని నేషనల్ హైవే ,స్టేట్ హైవే, ఆర్ అండ్ బి మరియు పంచాయతి రాజ్ ఇంజినీర్లు రోడ్డు ట్రాన్స్పోర్ట్, ఎక్సైజ్,ఎలక్ట్రిసిటీ, ఫారెస్ట్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ బ్లాక్ స్పాట్ గుర్తించి ప్రమాదాలు చర్యల పై రాష్ట్ర రహదారుల సంబంధిత అధికారులకు నివేదిక పంపుతూ అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుంది. దీనిలో భాగంగా జిల్లా ఎస్పీ నాగర్జున సాగర్ వద్ద సమ్మక్క సారక్క దయ్యాల గండి, పైలాన్ కాలనీలోని ముత్యాల గుడి వద్ద తరచూ



ప్రమాదాలు జరిగే ప్రాంతాన్ని సందర్శించి అక్కడ ప్రమాదాలు జరుగుటకు గల కారణాలు తెలుసుకొని రానున్న రోజుల్లో సాగర్ సందర్శన కొరకు అధిక సంఖ్యలో పర్యాటకులు సందర్శించనున్నారని వారికి ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా రోడ్డుకు ఇరువైపుల ఉన్న కరెంట్ స్తంభాలను పక్కకు జరిపే విధంగా,రోడ్డుకు ఇరువైపుల మెటల్ బీమ్ క్రాస్ బారియర్,వేగ నియంత్రణ సూచికలు,రేడియం స్టడ్స్, బ్లింకింగ్ లైట్స్, రేడియం స్టిక్కర్స్, సంబంధిత అధికారులకు త్వరిత గతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అంతే కాకుండా జిల్లా రహదారుల వెంట ఉన్న గ్రామాల్లో పోలీసు కళాజాత బృందం ద్వారా ఎప్పటికప్పుడు రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించున్నారు. రహదారి వెంట ఉన్న ఉన్న గ్రామాలలో విలేజి రోడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేసి వారి ద్వారా కూడా ప్రమాదాలు జరగకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుచున్నది.

ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ సిఐ శ్రీను నాయక్, యస్.ఐ ముత్తయ్య, డి ఈ ఆర్ %ఁ% బి నేషనల్ హైవే మురళి కృష్ణ,యన్.హెచ్ 565 క్రాంట్రక్టర్ వెంకటేశ్వర్ రావు ,డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ రాఘవరావు,ఎలక్ట్రిసిటీ ఏ.ఈ శేఖర్, ఎక్సైజ్ సీఐ కల్పన, మోటర్ వెహికిల్ ఇన్స్పెక్టర్ సతీష్, సబ్ ఇంజినీర్ గీత, డిటీఆర్బి రిటైర్ సిఐ అంజయ్య మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నోటీసులను పట్టించుకోని నల్గొండ జిల్లా పోలీసులపై జాతీయ ఎస్టీ కమిషన్ ఆగ్రహం

**నల్గొండ జిల్లా నేరేడు గుమ్ము ఎస్సై సతీష్ వ్యవహారంలో అబద్ధపు కేసులు,**

**గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేతావత్ బాబురామ్ నాయక్**

దేవరకొండ, జూలై 11(వార్తా వేదిక సూర్య): జాతీయ ఎస్టీ కమిషన్‌కు 20 రోజుల క్రితం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.

ఆ ఫిర్యాదును ప్రాధాన్యతగా పరిగణించిన జాతీయ ఎస్టీ కమిషన్, నల్గొండ జిల్లా ఎస్పీ మరియు ఎస్సై సతీష్‌కు నోటీసులు జారీ చేసి, 2025 జూలై 11వ తేదీన జరిగే విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. కానీ విచారణ తేదీన నల్గొండ జిల్లా నుండి ఎలాంటి పోలీస్ అధికారి హాజరుకాలేదు.

ఇది అధికారిక విధి వ్యతిరేకంగా వ్యవహరించినట్టుగా భావించిన జాతీయ ఎస్టీ కమిషన్ సీరియస్‌గా స్పందించి, నల్గొండ జిల్లా ఎస్పీ, ఎస్సైలను క్షమించలేనిది అని స్పష్టం



చేసింది. విచారణకు అధికారులు హాజరుకాకపోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టిన కమిషన్, ఈ వ్యవహారాన్ని రాష్ట్ర స్థాయి ఐజీ స్థాయికి అందజేస్తూ కఠిన చర్యలకు ప్రాథమికంగా నోటీసులు జారీ చేసింది.

ఈ పరిణామం నేపథ్యంలో జిల్లా స్థాయి అధికారులు గిరిజనులపై అక్రమ కేసులు, వివక్ష, అధికారులు బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్న విధానం ప్రశ్నార్థకంగా మారింది. న్యాయం కోసం పోరాడుతున్న గిరిజనులను వెనక్కి తొక్కించాలనే చర్యలుగా ఇది భావించవచ్చు అని ఆయన అన్నారు.

## జనాభాను నియంత్రించుకోవాలి

**- డాక్టర్ హేమంత్ కుమార్**

మోత్కూరు, జూలై 11(వార్త వేదిక సూర్య): రాష్ట్రంలో ఉన్న ప్రజలు జనాభాను నియంత్రించుకోవాలని మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హేమంత్ కుమార్ అన్నారు. శుక్రవారం నాడు మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి శ్రీకాంత్ (చెరువు కట్ట ) చౌరస్తా వరకు వరకు ఆరోగ్య కేంద్రం సిబ్బందితో




ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కరు ముద్దు ఇద్దరు వద్దు అనే నినాదంతో ర్యాలీని నిర్వహించమన్నారు. తాత్కాలిక పద్ధతిలో పాటించి జనాభాను నియంత్రించే విధంగా ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని కోరారు. చిన్న కుటుంబం చింతలేని కుటుంబంగా బాధ్యతయుతంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, స్టాఫ్ నర్సులు, ఏ.ఎన్. ఎం .ఎస్. మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## గురువులను గౌరవించుకోవడం మన బాధ్యత

**తుర్కపల్లి,జూలై 11(వార్త వేదిక సూర్య):** తుర్కపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వ్యాస పూర్ణిమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గురుపౌర్ణమి సందర్భంగా వివిధ రంగాల్లో నిష్టాతులైన గురువులను, కళాకారులను, కులవృత్తి కళాకారులను, గౌరవించాల్సిన బాధ్యత మనపై ఉందని వాళ్ల సేవలు ఈ సమాజం ఎప్పటికీ అవసరమని అన్నారు .ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పోరెడ్డి మాధవి లత, సుంకరి శివమణి, పండితులు ఫ్రేమ్ కిషోర్ పాండే, అన్నోజు సిద్ధి రామచారి, వడ్రంగి కూరెళ్ల గురువాచారి ,దర్జీ ఆదిమూల వీరస్వామి, కార్వింగ్ తిప్పారం నాగేష్, స్వర్ణకారులు బ్రహ్మాచారి, గాయకులు కళాశికం జగదీష్, కూరెళ్ళ సందీప్ చారి, డప్పు కళాకారులు ఎల్లయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోకొండ లక్ష్మీనారాయణ గౌడ్, ఆకుల రమేష్, చాంద్ పాషా, డొంకెన రాజు, జక్కుల వెంకటేష్ ,ఏడుముల ఆంజనేయులు, బినారం కనకయ్య, చిలుకూరు రమేష్, పాముల రామచంద్రం, గోర్ల రామచంద్రం, మేకల పాండు, తాడికొండ నరసింహులు, పాల్గొన్నారు.

## తహసిల్దార్ దేశ నాయక్ ఆధ్వర్యంలో రిజర్వాయర్ సర్వే పనులు పరిశీలన

**తుర్కపల్లి, జూలై 11(వార్త వేదిక సూర్య):** తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో రిజర్వాయర్ సర్వే పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్వే పనులను తహసిల్దార్ దేశ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రిజర్వాయర్కు కావలసిన 1000 ఎకరాలకు ఒక్క ఎకరానికి 24 లక్షల 50 వేల రూపాయల పరిహారాన్ని రైతులకు అందజేస్తున్నట్లు



తెలిపారు. రైతులందరూ ప్రాజెక్టు నిర్మాణం కోసం సంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ, రెవెన్యూ శాఖ, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మైసమ్మ తల్లికి బోనాలు సమర్పించిన శాలివాహనులు

**చౌటుప్పల్, జూలై 11(వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం శ్రీ అందోల్ మైసమ్మ దేవాలయంలో బోనాల బ్రాహ్మోత్సవల



సందర్భంగా శుక్రవారం మల్కాపూర్లోని శాలివాహనులు మొదటి బోనాలు సమర్పించారు. మహిళలు అంగరంగ వైభవంగా బోనాలు తీసి అమ్మవారికీ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమం లో శాలివాహన సంఘం అధ్యక్షులు వెంకటేష్, శ్రీ రామలిగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ మల్కాజ్గిరి బాబు, మాజీ ఉప సర్పంచ్ మల్కాజ్గిరి కృష్ణ, గంగాపురం కృష్ణ తదితర భక్తులు పాల్గొన్నారు.

## వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

**సికింద్రాబాద్, జూలై 11(వార్త వేదిక సూర్య):** ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవంలో భాగంగా కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ గారు మార్కండేయ నగర్ లోని బ్లాక్ పార్క్ లో మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ వ్యక్తి కనీసం ఒక చెట్టైనా నాటి, దాన్ని పెంచితే భవిష్యత్తు తరాలకు శుభమైన పర్యావరణాన్ని అందించగలుగుతాం అని



అన్నారు.పర్యావరణ పరిరక్షణనే నేటి అత్యవసరం అంటున్న ఈ కాలంలో, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పచ్చదనం పెంచేందుకు ముందుకు రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అనిల్ కుమార్, సర్కిల్ మేనేజర్ మహేశ్వరి,సూపర్వైజర్ సురేష్,నాయకులు కరాటే రాజు,నర్సింగ్ రావు,శైలెందర్,రవీందర్ సాగర్,కృష్ణ ముదిరాజ్, అజీజ్, లలిత, లక్ష్మి, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులు త్వరగా పూర్తి చేసుకోవాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**యాదాద్రి భువనగిరి, జూలై 11(వార్త వేదిక సూర్య):** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణపు పనులు త్వరగా పూర్తి చేసుకుంటే లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం రోజు తుర్కపల్లి మండలం కోనాపూర్ లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ.... ఇండ్లు నిర్మాణం పనులు వేగంగా పూర్తి చేసుకోవాలన్నారు. స్లాబ్ దశ పూర్తి అయిన వారి మిగిలి ఉన్న పనులు కూడా పూర్తి చేసుకుంటే వెంటనే డబ్బులు పడతాయని తదుపరి తొందరగా గృహప్రవేశం చేసుకోవచ్చున్నారు. గ్రామంలో ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలని , లబ్ధిదారులకు ఇసుక కొరత లేకుండా సరఫరా చేయాలని తహసిల్దార్ కు ఆదేశించారు. గ్రామంలో మేస్త్రీ లు లబ్ధిదారుల నుండి ఎక్కువ మొత్తంలో డబ్బులు వసూలు చేయకుండా కమిటీ నిర్ణయించిన రేట్లు తీసుకొని ఇంటి నిర్మాణ పనులు చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ ఇండ్ల ఏ.ఈ లు రోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి ఎప్పటికప్పుడు వెంటనే ఫోటో లు తీసి అప్లోడ్ చేయాలని ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ఇండ్లు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు

## సమస్యలుంటే సమాచారం ఇవ్వండి

**- ప్రజలకు మున్సిపల్ కమీషనర్ విన్నపం**

**చెన్నూరు,జూలై 11(వార్త వేదిక సూర్య):** మున్సిపాలిటీలో ఎలాంటి సమస్యలు తలెత్తినా ప్రజలు వార్డు ఆఫీసరుకులేదా నేరుగా కార్యాలయంలో సమాచారం అందించాలని చెన్నూరు మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విన్నవించారు. 11వ వార్డులో నీటి సమస్య ఉన్నట్లుగా తమకు సమాచారం అందించకుండానే కొందరు వ్యక్తులు రాజకీయ లబ్ది కోసం మహిళలను మభ్యపెట్టి మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టడం సమంజసం కాదని, 11వ వార్డుకు చెందిన కొందరు వ్యక్తులు తమకు సమాచారం ఇవ్వకుండానే మున్సిపాలిటీ ఆదీనంలో ఉన్న బోరు పైపులను తీసివేసిన కారణంగానే వార్డులో నీటి సమస్య తలెత్తిందని, పైపులు తొలగించి సమస్యకు కారకులైన వ్యక్తులపై స్థానిక పోలీస్



స్టేషన్లో పిర్యాదు చేశామని, మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి సమస్య తలెత్తినా నేరుగా సమాచారం అందిస్తే సత్వరమే సమస్యలు పరిష్కరిస్తామని, కావున పట్టణ ప్రజలు తమకు సహకరించి, మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ ప్రజలకు విన్నవించారు.

## మాటలకే పరిమితమవుతున్న మంత్రి

**- రాజా రమేష్, బీఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్**

**చెన్నూర్, జూలై 11 (వార్త వేదిక సూర్య):** అడ్డగోలు హామీలతో గద్దెనెక్కిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కనీసం నియోజకవర్గంలో అక్రమ దందాలు సాగనివ్వమని చెప్పిన మాట నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ రాజా రమేష్ అన్నారు. మైనింగ్, కార్మిక శాఖా మంత్రిగా భాద్యతలు చేపట్టిన నాడే అక్రమ ఇసుక, మట్టి దందాలు తావివ్వమని పేర్కొని నెల రోజులైనా కాకముందే చెప్పిన మాటలు మర్చిపోయాడని ఎద్దేవా చేశారు. శుక్రవారం కోటపల్లి మండలం ఎర్రాయిపేట గ్రామ సమీపంలో గల ఇసుక క్వారీలను బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. ఎన్నికల వేళ నియోజకవర్గంలో ఓ కంపెనీ ఏర్పాటు చేసి 45వేల ఉద్యోగాలు ఇచ్చి నియోజకవర్గంలో నిరుద్యోగం అనే మాట లేకుండా చేస్తామని కల్లిబొల్లి కబుర్లు చెప్పి రెండేళ్లు గడుస్తున్నా దాని ఊసు ఎత్తడమే మానేషి యువతను మోసం మంత్రి గడ్డం వివేక్ మోసం చేసారని, కనీసం ఇటీవలే పేర్కొన్నట్లుగా ఇసుక దందాను బంధు చేసి నిజాయితీని నియోజకవర్గ ప్రజల ముందు మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి నిరూపించుకోవాల్సిన అవసరం ఉన్నదని రాజా రమేష్



సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మంత్రి బాపు, మాజీ జెడ్పిటిసి మోద తిరుపతి నాయకులు సాంబ గౌడ్, అయిత సురేష్ రెడ్డి, విద్యాసాగర్, నాయని సతీష్, దోమకొండ అనిల్ అసంపల్లి సంపత్, తగరం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కాటేపల్లి ప్రీమియర్ ఎక్స్‌క్లూజివ్ కంపెనీ బిఆర్ఎస్ కె వి నూతన కమిటీ ఎన్నిక

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:** మోటకొండూరు మండలం కాటేపల్లి గ్రామంలో ప్రీమియర్ ఎక్స్ క్లూజివ్ కంపెనీలో బిఆర్ఎస్ కె వి గౌరవ అధ్యక్షులుగా తన్నీరు హరీష్ రావు అధ్యక్షులుగా గొంగిడి మహేందర్ రెడ్డి ని ఎన్నుకోవడం జరిగింది.. అధ్యక్షులు గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.. అధ్యక్షులు గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులకు ఏ సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని చెప్పడం జరిగింది ఈయూనియన్ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన ఉంటుంది. కార్మికులందరికీ కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి ఎక్కువగా వేతనం వచ్చేలా కృషి చేస్తామన్నారు. నిరంతరం కార్మికుల సమస్యల పట్ల పోరాడుతూనే ఉంటాం

ఈ కమిటీ సభ్యులు జనరల్ సెక్రెటరి కాదురి ఎలేందర్, పచ్చిమట్ల రాజు ,వైస్ ప్రెసిడెంట్ గంధమల్ల నాగరాజు,



గుండబోయిన నరేష్, తుడుం దశరథ, కోశాధికారి కంకటి శివ, జాయింట్ సెక్రెటరీ కొరుకొప్పుల నవీన్, బర్మల నవీన్,బర్మల శ్రీధర్, సిరబోయిన పవన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సోమారపు దుర్గ ప్రసాద్, భీమగాని నవీన్, పరకాల నాగరాజు, గుర్రాల గణేష్, ఎక్స్ క్లూజివ్ మెంబర్స్ భూపాల్, శ్రీధర్ ,భరత్, మహేష్, క్రాంతి, ప్రశాంత్, నవీన్, సాయి నిఖిల్ ,నిఖిల్ నీ ఎన్నుకున్నారు .

## రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రత్తగా మన్సూరాబాద్‌లో రోడ్ సేఫ్టీ డ్రైవ్ కార్యక్రమం నిర్వహణ

**జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి**

**ఎల్ బి నగర్, జూలై 11(వార్త వేదిక సూర్య):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో తలపెట్టిన రోడ్ సేఫ్టీ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా మన్సూరాబాద్ డివిజన్ సరస్వతీ నగర్ కాలనీలో గుంతలు పడిన రోడ్లకు సి.సి ప్యాచ్ వర్క్ పనులను ఇంజనీరింగ్ శాఖ



అధికారులతో కలిసి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి శుక్రవారం పరిశీలించి ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..

డివిజన్లో ఎక్కడైతే సి. సి & బీ.టీ . రోడ్లకు సంబంధించి గుంతలు ఏర్పడితే వాటిని పునరుద్ధరణకు ప్యాచ్ వర్క్ చేయడం జరుగుతుందని ఎక్కడైతే ప్యాచ్ వర్కులు అవసరమొ మా దృష్టికి తీసుకొచ్చినట్లయితే వెంటనే పరిష్కారం చేస్తామని తెలిపారు.

ఈ రోడ్డు సేఫ్టీ డ్రైవ్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం ప్రజలకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించడం, ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని వారన్నారు

ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ శాఖ అధికారులు డి ఈ కనకయ్య, ఏ ఈ స్వప్న, డబ్ల్యూ ఐ సీతారాం మరియు కాలనీ వాసులు మురళి గౌడ్, జగన్, సతీష్ కుమార్, జి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 13న జరిగే సిపిఐ మండల మహాసభను జయప్రదం చేయండి

**మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి**

**చౌటుప్పల్, జూలై 11(వార్త వేదిక సూర్య):**



ఈ నెల 13వ తేదీన చౌటుప్పల్ మండల కేంద్రంలోని ఎలిమినేటి మాధవరెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగే సిపిఐ చౌటుప్పల్ మండల 7 వ మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి పిలుపుని చ్చారు. ఈ మహాసభ కు సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, ఎం ఎల్ సి నెల్లికంటి సత్యం, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, జిల్లా కార్యవ ర్గ సభ్యులు బచ్చునగోని గాలయ్య, తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్దె శ్రీనివాస్ పాల్గొంటారని తెలిపారు.మండలంలో ప్రజాసమస్య ల పరిష్కారం కోసం భవిష్యత్ ఉద్యమ కార్యాచరణకు ఈ మహాసభ దోహదపడుతుందని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## కర్రోళ్ల లక్ష్మమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి

**మహేశ్వరం, జూలై 11(వార్త వేదిక సూర్య):** మహేశ్వరం మండల కేంద్రం మహేశ్వరం గ్రామ మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, తల్లి"కీ!శే" కర్రోళ్ల.లక్ష్మమ్మ రాత్రి పరమపదించిన విషయం తెలుసుకున్న మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, హుటాహుటిన మహేశ్వరం గ్రామం చేరుకుని లక్ష్మమ్మ పార్థివ



దేహం పై పూలమాల వేసి నివాళులర్పించి చెంద్రయ్య,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..వారితో పాటు చిలకమర్రి నరసింహ, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంగోత్‌రాజు నాయక్, పిఎసిఎస్ చైర్మన్ మంచే. పాండు యాదవ్, వైస్ చైర్మన్ దేవరపల్లి. వెంకటేశ్వర రెడ్డి, డైరెక్టర్ కాడమోని ప్రభాకర్, సీనియర్ నాయకులు రాం రెడ్డి, పోతర్ల అంబయ్య యాదవ్,మునగపాటి నవీన్, దేవుల నాయక్, ఎం ఏ షమీర్, సీతారాం నాయక్, సిల్వా రెడ్డి, రవీనా నాయక్, చెంద్ర శేఖర్ రెడ్డి,కాకి కుమార్, కటికల శ్రీను, కట్నం పర్వతాలు, యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు దుడ్డు కృష్ణ యాదవ్,శివ మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## పింఛన్‌దారులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**పోషబోయిన మల్లేశం బిఆర్ఎస్ పార్టీ రామన్నపేట మండల అధ్యక్షుడు**

**రామన్నపేట, జూలై 11(వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన మొదటి నెల డిసెంబర్ నుంచే అన్ని రకాల ఆసరా పింఛన్దారులకు 2016 నుండి 4000 వేలు పెంచుతామని దివ్యాంగులకు ఇచ్చే 4016 పింఛను 6000 పెంచుతామని ఒక కుటుంబంలో వృద్ధాప్య పించెను ఒక్కరికే కాకుండా భార్యాభర్తలకు ఇద్దరికీ ఇస్తామని అలాగే వివిధ రకాల వ్యాధిగ్రస్తులు అందరికీ పింఛన్లు ఇస్తామని మాయ మాటలు చెప్పి అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్న ఇప్పటివరకు పించను ఇవ్వలేదని శుక్రవారం రామన్నపేట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పోషబోయిన మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త పెన్షన్ సాంక్షన్ ఇచ్చింది లేదు. స్పోసు తప్ప భర్తలు చనిపోయిన మహిళలు నెలలకొద్దీ



వితంతు పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నారు. అలాగే అన్ని రకాల పింఛన్దారులకు తక్షణమే కొత్త పింఛన్లు సాంక్షన్ చేసి పింఛన్దారులకు ఎన్నికల సమయంలో ఏ హామీలు అయితే ఇచ్చిందో అవన్నీ నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కోక బిక్షంకు భారత్ సేవా రత్న జాతీయ అవార్డు ప్రధానం

**మోత్కూరు, జూలై 11(వార్త వేదిక సూర్య):** ఆపదలో ఉన్నా ప్రతి ఒక్కరికీ సామాజిక సేవలు నిరంతరం కృషి చేస్తున్న మోత్కూరు మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన డాక్టర్ కోక బి.ఆర్. ఫౌండేషన్ చైర్మన్ కోకబిక్షం'కు మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారత్ సేవా రత్న జాతీయ అవార్డు ను అందజేసినట్లు కోక బిక్షం తెలిపారు. శుక్రవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేద ప్రజల కోసం తాను 5 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను మనం ఫౌండేషన్ గుర్తించి త్యాగరాయగాన జరిగిన ఫౌండేషన్ నిర్వాహకులు చిక్కడపల్లి (హైదరాబాద్)లో శుక్రవారం నాడు నిర్వహించిన జాతీయ అవార్డు ప్రధానం కార్యక్రమంలో ఆ ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ చక్రవర్తి, ఈ.ఎస్. నలపరాజు, రాజేంద్ర కుమార్, ప్రణయ్ , దైవాజ్ఞుడు, శివలీల చేతుల మీదుగా తనకు అవార్డు, ప్రశంస పత్రం అందజేయడంతో పాటు శాలువాలతో సన్మానించినట్లు చెప్పారు. తన సేవా కార్యక్రమాలను గుర్తించి అవార్డు, ప్రశంస పత్రంతో పాటు సన్మానించిన మనం ఫౌండేషన్ నిర్వాహకులకు బిక్షం కృతజ్ఞతలు తెలిపారు.

## కాల్వ మరమ్మత్తు పనులను చేపట్టి రైతులను ఆదుకోవాలి : బా.జ పా..డిమాండ్

**మోత్కూరు జూలై 11 (వార్తా వేదిక సూర్య):** మండలంలోని పాలడుగు చెరువు నుంచి, మంటకుట్ట చెరువులో చెత్త, చెదారం, పిచ్చి మొక్కలతో నిండి పోయిందని, ఈ చెరువులోకి వచ్చే కాల్వ పనులు రానున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని మరమ్మత్తు పనులను చేపట్టి దత్తప్పగూడెం గ్రామ రైతులని ఆదుకోవాలని బా.జ.పా.మండల ఉపాధ్యక్షుడు గుంటి సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ అదేవిధంగా ఈ చెరువు నిండినట్లయితే దీనివల్ల ముషిపట్ల,, కల్వకుంట, అనాజీపురం,పొడిచేడు గ్రామాలతో పాటు చుట్టుపక్క గ్రామ రైతులకు కూడా ఇది ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. అదేవిధంగా



కాల్వపై నుండి పంట పొలాలకు వెళ్లడానికి పటిష్టంగా రహదారి పనులు పూర్తిచేసి రైతులను ఆదుకోవాలని సతీష్ కోరారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శనివారం
12, జులై 2025



# 18 నుంచి అమెజాన్ ప్రైమ్‌లోకి కుబేర



శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్, నాగార్జున, రష్మిక ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'కుబేర' ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా జులై 18 నుంచి స్ట్రీమింగ్ కానుంది. గత కొన్ని రోజులుగా దీని ఓటీటీ- విడుదలపై ఎన్నో వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వాటికి చెక్ పెడుతూ.. తాజాగా ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ అమెజాన్ ఓ పోస్టర్ విడుదల చేసింది. దేశంలోనే అత్యంత సంపన్నుడైన గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్ సీఈవో నీరజ్ మిత్ర (జిమ్ సర్భ్) ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా నిలవాలని కలలు కంటుంటాడు. ఆ కల కోసం ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సాగర్ ప్రాజెక్ట్‌ను వినియోగించుకోవాలనుకుంటాడు. రూ.లక్ష కోట్ల డీల్ కుదుర్చుకుంటాడు. ఆ మొత్తం డబ్బులో రూ.50 వేల కోట్లు బ్లాక్‌లో.. మిగిలిన డబ్బు వైట్‌లో ఇవ్వాలని నీరజ్‌కు సిద్ధప్ప షరతు విధిస్తాడు. ఈ పనిని సమర్థంగా చేయడం కోసం జైల్లో ఉన్న మాజీ సీబీఐ అధికారి దీపక్ తేజ్ (నాగార్జు)ను బయటకు తీసుకొస్తాడు. ఈ పని కోసం దీపక్ బిచ్చగాళ్లను ఎంచుకుంటాడు. ఈ పని పూర్తి కాగానే ఆ నలుగురు బిచ్చగాళ్లను చంపేయాలని నీరజ్ ప్లాన్ చేయగా.. వారిలో ఒకడైన దేవా (ధనుష్) తప్పించుకుంటాడు. మరి వీళ్ల చేతికి దేవా దొరికాడా? తన ఖాతాలో ఉన్న వేల కోట్ల డబ్బును దేవా ఏం చేశాడన్నది మిగిలిన కథ. శేఖర్ కమ్ముల మూవీ కావడంతో ఆసక్తి పెరిగింది.

# తమన్ స్టూడియోలో ప్రభాస్ సందడి



రెబల్ స్టార్ ప్రభాస్, మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'ది రాజా సాబ్'. హార్రర్, కామెడీ, రొమాంటిక్ కథాంశంతో రానున్న ఈ సినిమాలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిధిలు హీరోయిన్లుగా నటిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరి బ్యానర్ పై విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. తాజాగా రెబల్ స్టార్ ప్రభాస్ తమన్ మ్యూజిక్ సిట్టింగ్స్ లో దిగిన ఫోటో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అయితే తమన్ అందించిన సాంగ్స్ ప్రభాస్ కు నచ్చలేదని అందుకే స్వయంగా డార్లింగ్ దిగాడని కెమెంట్స్ చేస్తున్నారు ఫ్యాన్స్. వాస్తవానికి రాజాసాబ్ సినిమాకు తమన్ ఎప్పుడో సాంగ్స్ కంపోజ్ చేసి ఇచ్చేసాడు. అందులో కొన్ని సాంగ్స్ ను షూట్ కూడా చేసారు. ఆ తర్వాత స్క్రిప్ట్ లో వచ్చిన కొన్ని మార్పుల కారణంగా ముందు కంపోజ్ చేసిన సాంగ్స్ అన్నిటిని పక్కన పెట్టేసారు. ఇప్పుడు మరలా తమన్ తో సాంగ్స్ ను కంపోజ్ చేపిస్తున్నారు. తమన్ అందుకోసం వర్క్ స్టార్ట్ చేసాడు. ఈ నేపథ్యంలోనే తమన్ స్టూడియోకు ప్రభాస్ వెళ్లి సరదాగా కాసేపు ఉండి వచ్చాడు. అంతే తప్ప వర్క్ నచ్చక కాదు. తమన్ సాంగ్స్ ఫినిష్ చేసాక సాంగ్స్ షూట్ చేసేందుకు షెడ్యూల్ ఎలాన్ చేస్తున్నారు మేకర్స్. తమన్ వర్క్ పట్ల మారుతీ చాలా అండ్ టీమ్ హ్యాపీగా ఉన్నారు. జెట్ స్పీడ్‌లో జరుగుతున్న రాజాసాబ్ ఈ ఏడాది డిసెంబర్ 5న థియేటర్స్‌లో అడుగుపెట్టనున్నాడు.



# పూజను వెన్నాడుతున్న డిజాస్టర్స్

ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన అందాల ముద్దుగుమ్మ పూజా హెగ్డే. దక్షిణాదిలోనే కాకుండా బాలీవుడ్‌లో కూడా ఈ అమ్మడు అదరగొట్టింది. ఇండస్ట్రీలో అత్యధిక రెమ్యునరేషన్ అందుకొనే హీరోయిన్లలో ఒకరిగా నిలిచిన ఈ ముద్దుగుమ్మ తన అందం, అభినయంతో ఎంతగానో మెప్పించింది. అరవింద సమేత వీర రాఘవ, మహర్షి, గద్దలకొండ గణేష్, హౌస్‌ఫుల్ 4, అల వైకుంఠపురంలో, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ సినిమాలతో వరుస సక్సెస్ సాధించిన పూజా హెగ్డే ఆ తర్వాత మాత్రం హిట్ కోసం ఎంతో ఎదురు చూసింది. రాధే శ్యామ్ , బీస్ట్, ఆచార్య, సర్కస్, కిసి కా భాయ్, కిసి కీ జాన్, దేవా, రెట్రో సినిమాలు వరుసుగా ఫ్లాప్ అయ్యాయి. ఇటీ-వల వచ్చిన రెట్రో చిత్రంలో డీ గ్లామరైజ్డ్ పాత్ర పోషించగా, దీనిపై కూడా ఎన్నో ఆశలు పెట్టు-కుంది. కాని అది కూడా అభిమానులకు నిరాశను మిగిల్చింది.తాజాగా ఆమెకు దక్కాల్సిన ఓ క్రేజీ కోలీవుడ్ ఆఫర్ మిస్ అయినట్టు- తెలుస్తుంది. కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ హీరోగా, విగ్నేష్ రాజా దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమాలో పూజా హెగ్డేను హీరోయిన్‌గా తీసుకునే యోచనలో ఉండగా, చివరికి ఆమె స్థానంలో మలయాళ బ్యూటీ- మమితా బైజును ఫైనల్ చేశారని వార్తలు వినిపిస్తున్నాయి. మమితా బైజు, 'ప్రేమలు' సినిమా ద్వారా ఫుల్ క్రేజ్ తెచ్చుకుంది. తాజాగా దళపతి విజయ్, సూర్య వంటి టాప్ హీరోల ప్రాజెక్టుల్లో అవకాశాలు దక్కించుకుంటూ, దక్షిణాది చిత్ర పరిశ్రమలో దూసుకుపోతుంది. ఇప్పుడు ధనుష్ సినిమా అవకాశం దక్కడంతో ఆమె కెరీర్ దూసుకుపోయే ఛాన్స్‌లు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇదే సమయంలో పూజా హెగ్డే నటించిన చిత్రాలు వరుసగా ఫ్లాప్ అవ్వడంతో ఆమె మార్కెట్‌లో కొంత వెనుకబడినట్లు తెలుస్తోంది. అయితే ఇది తాత్కాలిక మేనని, ఆమె బౌన్స్ బ్యాక్ అయ్యే అవకాశాలు ఉన్నాయని అభిమానులు నమ్ముతున్నారు.అయితే ఈ ఒక్క సినిమా మిస్ అయినా, పూజా చేతిలో ప్రస్తుతం రజనీకాంత్, విజయ్, రాఘవ లారెన్స్ లాంటి స్టార్ హీరోలతో భారీ ప్రాజెక్టులు చేస్తుంది.

# పెళ్లంటే జీవితకాలపు బాధ్యత



తన వ్యక్తిగత విషయాల గురించి ఎప్పుడూ అభిమానులతో పంచుకునే నటి శ్రుతి హాసన్ పెళ్లి విషయంలోనూ ఆసక్తికర విషయాలను వెల్లడించారు. పెళ్లిపై తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. వివాహం అనే ఆలోచన కూడా తనకు భయాన్ని కలిగిస్తుందన్నారు. నాకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడానికి జీవితమంతా కష్టపడ్డాను. ఆ గుర్తింపును ఓ కాగితం ముక్కతో ముడిపెట్టాలనే ఆలోచన కూడా భయంకరంగా అనిపిస్తుంటుంది. వివాహ బంధాన్ని.. ఆ వ్యవస్థలో ఉన్న విలువలను నేను గౌరవిస్తాను. కానీ, వాటిని ధ్రువీకరించడానికి ఓ చట్టపరమైన కాగితం అవసరం లేదని నా అభిప్రాయం. నా జీవితంలో ఒకసారి నేను వివాహానికి చాలా దగ్గరగా వెళ్లాను. కానీ, అది ముడి పడలేదు. ఇద్దరు మనుషులు ఒక్కటవ్వాలంటే వారి అభిప్రాయాలు కలవాలి. అయినా, పెళ్లి అనేది ఇద్దరు వ్యక్తులకు సంబంధించిన విషయం కాదు. అది జీవితకాలపు బాధ్యతని అన్నారు. మరికొన్ని రోజుల్లో 'కూలీ'తో పలకరించనున్న ఆమె.. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు వెల్లడించారు. రజనీకాంత్‌తో కలిసి వర్క్ చేసిన అనుభవంతో పాటు తన కెరీర్ గురించి మాట్లాడారు. పవన్ కల్యాణ్ హీరోగా వచ్చిన 'గబ్బర్ సింగ్'లో అవకాశం వచ్చినప్పుడు కొన్ని కారణాల వల్ల నేను నటించలేనని చెప్పాను. హరీశ్ శంకర్ నన్ను ఒప్పించారు. ఆ పాత్రలో నన్ను కాకుండా మరో నటిని ఊహించుకోలే నన్నారు. కానీ, ఆ సినిమా నా కెరీర్ మొత్తాన్ని మార్చేసింది. నేను నటించిన ఎన్నో సినిమాలు మంచి సక్సెస్‌ను సాధించినప్పటికీ తొలి విజయాన్ని ఇచ్చింది మాత్రం తెలుగు పరిశ్రమే. పవన్ ఎప్పుడూ వ్యవసాయం గురించి, గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వారి గురించే మాట్లాడుతుండేవారు. ఆయనకు రాజకీయ రంగం కూడా సరిపోతుంది.మా నాన్న, రజనీకాంత్ ఇద్దరూ తమిళ ఇండస్ట్రీకి రెండు కళ్ల లాంటి వాళ్లు. రజనీకాంత్ సూపర్ స్టార్. ఇన్ని రోజులు మా నాన్న దృష్టికోణంలోనే ఆయన నాకు తెలుసు. 'కూలీ' సినిమాలో ఆయనతో వర్క్ చేస్తున్నప్పుడు పూర్తిగా తెలుసుకున్నాను. సెట్‌లో ఎంతో యాక్టివ్‌గా ఉంటారు. తన చుట్టూ ఉండేవాళ్లు కూడా సంతోషంగా ఉండాలని కోరుకుంటారు. ఆయన ఎనర్జీకి ఎవరూ సరితూగరు. ఆయనతో కలిసి నటించే అవకాశం వచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉంది. ఇండస్ట్రీలో ఎంతోమంది గొప్ప నటులు ఉన్నారు. ఎవరి ప్రత్యేకతలు వారికి ఉంటాయి.

## స్పోర్ట్స్ | SPORTS

# వైభవ్ టీమిండియాలో అరంగేట్రం కష్టమే..

భారత క్రికెట్‌లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ.. ఇంగ్లాండ్‌తో జరిగిన యూత్ వన్డే క్రికెట్‌లో పేలుడు బ్యాటింగ్‌తో విధ్వంసం సృష్టించాడు. ఆతిథ్య ఇంగ్లాండ్ అండర్-19తో



జరిగిన ఈ సిరీస్‌లో వైభవ్ 5 మ్యాచ్‌ల్లో 355 పరుగులు చేశాడు. ఇందులో 29 సిక్సర్లు, 30 ఫోర్లు ఉన్నాయి. ఇంతటి పేలుడు బ్యాటింగ్ చేసినప్పటికీ, వైభవ్ సూర్యవంశీకి ప్రస్తుతం టీమిండియాలో చోటు దక్కడం కష్టమే.వైభవ్ సూర్యవంశీ.. భారత సీనియర్ జట్టుకు ఎంపిక కావడానికి మరో ఏడాది వేచి చూడాల్సి ఉంటుంది. దీనికి ప్రధాన కారణం ఐసీసీ కొత్త నియమం. వైభవ్ సూర్యవంశీకి ఇప్పుడు 14 సంవత్సరాలు. ఐసీసీ నిబంధనల ప్రకారం, జాతీయ జట్టుకు ఆడే ఆటగాడికి కనీసం 15 సంవత్సరాలు నిండాలి. 2020లో, ఐసీసీ అంతర్జాతీయ క్రికెట్ కోసం కనీస వయస్సు నియమాన్ని రూపొందించింది. దీని ప్రకారమే జాతీయ ఆటగాళ్ళను ఎంపిక చేస్తారు. వైభవ్ సూర్యవంశీ ప్రస్తుత వయస్సు 14 సంవత్సరాలు. అంటే వచ్చే ఏడాది మార్చి 27 నాటికి అతనికి 15 సంవత్సరాలు నిండుతాయి. అప్పుడే అతను జాతీయ జట్టుకు అర్హత సాధిస్తాడు.గతంలో అంతర్జాతీయ క్రికెట్ ఆడటానికి కనీస వయోపరిమితి ఉండేది కాదు.

దీని కారణంగా, పాకిస్తాన్‌కు చెందిన హసన్ రాజా కేవలం 14 సంవత్సరాల 227 రోజుల వయసులో అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. ప్రస్తుత పరిస్థితిలో, వైభవ్ సూర్యవంశీ ఈ ప్రపంచ రికార్డును బద్దలు కొట్టడం కష్టం.కానీ ప్రస్తుతం భారత టీ20 జట్టులో చోటు కోసం భారీ సంఖ్యలో ఆటగాళ్లు ఎదురుచూస్తున్నారు. అందువల్ల, బీసీసీఐ అలాంటి అభ్యర్థన చేసే అవకాశం లేదు. దీని కారణంగా, వైభవ్ సూర్యవంశీ భారతదేశం తరపున అంతర్జాతీయంగా అరంగేట్రం చేయడానికి కనీసం ఒక సంవత్సరం వేచి ఉండాల్సి ఉంటుంది.

# చరిత్ర సృష్టించిన బుమ్రా

## అత్యధికసార్లు ఐదు వికెట్ల ఘనత..



టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా చరిత్ర సృష్టించాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ)లో అత్యధికసార్లు ఐదు వికెట్ల ఘనతను అందుకున్న తొలి బౌలర్‌గా నిలిచాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్- సచిన్ ట్రోఫీలో భాగంగా లార్డ్స్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో జస్‌ప్రీత్ బుమ్రా (5/74) ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. జస్‌ప్రీత్ బుమ్రాకు డబ్ల్యూటీసీలో ఇది 12వ ఐదు వికెట్ల ఘనత. ఈ క్రమంలో అతను రవిచంద్రన్ అశ్విన్ రికార్డ్‌ను అధిగమించాడు. రవిచంద్రన్ అశ్విన్ 11 సార్లు ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు.ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జోరూట్‌ను అత్యధికసార్లు ఔట్ చేసిన బౌలర్‌గా కూడా బుమ్రా రికార్డ్ సాధించాడు. ఈ క్రమంలో ప్యాట్ కమిన్స్ రికార్డ్‌ను బుమ్రా అధిగమించాడు. లార్డ్స్ టెస్ట్‌లో సెంచరీతో చెలరేగిన జోరూట్‌ను బుమ్రా క్లీన్ బౌల్డ్ చేశాడు. టెస్ట్‌ల్లో అతన్ని ఔట్ చేయడం బుమ్రాకు 11వ సారి కాగా.. అంతర్జాతీయ క్రికెట్‌లో 15వ సారి. వన్డేల్లో మూడు సార్లు ఔట్ చేసిన బుమ్రా.. టీ20ల్లో ఒకసారి పెవిలియన్ చేర్చాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో జోరూట్‌ను ప్యాట్ కమిన్స్ 14సార్లు ఔట్ చేశాడు. టెస్ట్‌ల్లో అతన్ని 11 సార్లు పెవిలియన్ చేర్చిన కమిన్స్.. వన్డేల్లో మరో మూడు సార్లు ఔట్ చేశాడు. ఈ జాబితాలో జోష్ హాజెల్ వుడ్(13), రవీంద్ర జడేజా(13), ట్రెంట్ బౌల్ట్(12) తర్వాతి స్థానాల్లో నిలిచారు.ఓవర్‌నైట్ స్కోర్ 251/4తో రెండో రోజు ఆటను కొనసాగించిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 387 పరుగులకే ఆలౌటైంది. జోరూట్(199 బంతుల్లో 10 ఫోర్లతో 104) సెంచరీతో రాణించగా.. జెమీ స్మిత్(56 బంతుల్లో 6 ఫోర్లతో 51), బ్రైడన్ కార్స్(83 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 56) హాఫ్ సెంచరీలతో రాణించారు. బెన్ స్టోక్స్(44), ఒలీ పోప్(44) కీలక ఇన్నింగ్స్ ఆడారు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా(5/74) ఐదు వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్(2/85), నితీష్ కుమార్ రెడ్డి(2/62) రెండేసి వికెట్లు పడగొట్టారు.రవీంద్ర జడేజా ఓ వికెట్ తీసాడు. ఒక్క పరుగు వ్యక్తిగత స్కోర్ వద్ద జెమీ స్మిత్ ఇచ్చిన క్యాచ్‌ను కేఎల్ రాహుల్ నేలపాలు చేయడం టీమిండియా కొంపముంచింది. ఈ అవకాశంతో చెలరేగిన అతను 8వ వికెట్‌కు బ్రైడన్ కార్స్‌తో కలిసి 84 పరుగులు జోడించాడు.



# దేశ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలి

**ఆటగాళ్లకు కుటుంబం ముఖ్యమే**

**మనం సెలవుల కోసం విదేశాలకు రాలేదు**

**గౌతమ్ గంభీర్ కీలక వ్యాఖ్యలు**

గత ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా ఘోర పరాభవాన్ని చవిచూడడంతో బీసీసీఐ కొన్ని కఠిన నిబంధనలను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. అందులో జట్టు విదేశీ పర్యటనలకు వెళ్లినప్పుడు ఎక్కువ సమయం కుటుంబానికి కాకుండా ఆటకే కేటాయించాలని బీసీసీఐ స్పష్టం చేసింది. ప్రస్తుతం టీమిండియా ఇంగ్లండ్ జట్టుతో టెస్ట్ సిరీస్ ఆడుతోంది. ఈ టెస్ట్ సిరీస్ కు ముందు గంభీర్ తన తల్లికి అనారోగ్యం దృష్ట్యా స్వదేశానికి వచ్చి వెంటనే ఇంగ్లాండ్ చేరుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో టీమిండియా ప్రధాన కోచ్ బీసీసీఐ నిబంధనలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఛతేశ్వర్ పుజారాతో జరిగిన ఇంటర్వ్యూలో కీలక అభిప్రాయాలను పంచుకున్నాడు. ఆటగాళ్లకు కుటుంబం ముఖ్యమే అయినా.. దేశ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలని గౌతమ్ గంభీర్ అభిప్రాయపడ్డాడు. మనం సెలవుల కోసం విదేశాలకు రాలేదని.. దేశం కోసం ఆడేందుకు వచ్చామని అన్నారు. ఏదైనా పర్యటనకు వెళ్లినప్పుడు డ్రెస్సింగ్ రూమ్‌లో చాలా తక్కువ మందితో ఆడాల్సి ఉంటుందని.. వారితో పని చేసి దేశం గర్వపడేలా చేయాల్సిన బాధ్యత మనపై ఉంటుందన్నారు. కుటుంబానికి సమయం కేటాయించాలి..

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**